# పోడు భూములకు ఫిబ్రవరిలో పట్టాల పంపిణీ

3లో...



వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 31, జనవరి 2023 16 పేజీలు


తెలంగాణకు తలమానికం

భద్రాద్రి కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన ఏజెన్సీ ముద్దు బిడ్డ త్రిష

# భద్రాద్రికి.. కీర్తి పతాకం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంకు చెందిన గొంగడి త్రిషారెడ్డి ఆదివారం సౌత్‌ఆఫ్రికాలో జరిగిన అండర్ -19 మహిళా క్రికెట్ ప్రపంచ కప్‌లో ఆల్ రౌండర్ ప్రతిభను కనపరిచి జట్టు విజయంలో కీలక పాత్ర వహించింది. వరల్డ్ కప్‌లో ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌తో తలపడిన భారత్ 68 పరుగులకే కట్టడి చేసింది. సునాయస విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ జట్టు ఆదిలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాలు ఎదుర్కోబోతుందా అన్న తరుణంలో బ్యాటింగ్‌కు వచ్చిన భద్రాద్రి వాసి గొంగడి త్రిషారెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తూ తన సహచర క్రీడాకారిణి సౌమ్య థివారీతో కలిసి 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి దశాబ్ధాల కాలంగా ఊరిస్తున్న మహిళా ప్రపంచ కప్పును మొట్టమొదటిసారిగా భారత్‌కు అందించి విజయబావుటా ఎగురవేసింది.

- అండర్ 19 ప్రపంచ కప్‌లో సత్తా చాటిన భద్రాద్రి ఆణిముత్యం
- త్రిషపై ప్రశంసలు వర్షం కురిపించిన దేశ ప్రజలు
- భద్రాద్రిలో ఆకాశాన్ని అంటుతున్న క్రీడాకారుల,క్రీడాభిమానుల సంబురాలు
- త్రిషలాంటి బిడ్డ కలగడం మా పూర్వజన్మ సుకృతం : రామిరెడ్డి

16 లో..

అధికారం ఏ ఒక్కరి..

# సొత్తూ కాదు

**బోనకల్, జనవరి 30, ప్రభాతవార్త**

అధికారం ఎవరి సొత్తూ కాదని, ఇచ్చిన ఏ ఒక్క హామీ కేసీఆర్ నెరవేర్చలేదని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మధిర నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మధిర నియోజకవర్గంలోని 5మండలాలకు చెందిన పొంగులేటి అభిమానులు భారీగా తరలిరావచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... అధికారం ఎవడబ్బ సొత్తూ కాదని అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



- ఇచ్చిన ఏ ఒక్క హామీ కేసీఆర్ నెరవేర్చలేదు
- ప్రతి ఎన్నికలలో జిల్లాలో టీఆర్ఎస్‌కు గెలుపు కోసం పనిచేశా
- మధిర మున్సిపల్ పీఠం కూడా నా కృషి ఫలితమే
- మధిర ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు



2 లో..




15లో..

# కేజీబీవీలో దారుణం!

- 40మంది విద్యార్థినీలను గదిలో బంధించి చితకబాదిన టీచర్లు!
- కాళ్ళ నొప్పులతో నడవలేని స్థితిలో విద్యార్థులు
- ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులకు రక్షణ కరువు
- తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘటన



16లో..

## భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పరితోష్ పంకజ్




8లో...

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి నివాళ్లర్పించిన కలెక్టర్ అనుదీప్

# అధికారం ఎవరి సొత్తూ కాదు

**(మొదటి పేజీ తరువాయి..)**

గత ఏడున్నర సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్, కేటీఆర్ తనకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. పైగా జిల్లాలో జరిగిన ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని విదాల తన సహాయ సహకారాలతో టీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని పొందిందన్నారు. మధిర మున్సిపాలిటీ గెలుపు కూడా తన కృషి ఫలితమే అన్నారు. అన్ని విధాల తన సహాయ సహకారాలతో టీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని పొందించదన్నారు. మధిర మున్సిపాలిటీ గెలుపు కూడా తన కృషి ఫలితమే అన్నారు. అన్ని విధాల తన సహాయ, సహకారాలు పొందిన చివరకు నన్ను నా కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తననే కాదు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. రత్తైఉ రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రైతులకు ఉచిత కరెంటు వంటి హామీలన్నీ అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వంవిఫలమైందన్నారు. గత ఎన్నికల్లో మధిర నియోజవకర్గంలో టీఆర్ఎస్ గెలుపు కోసం గడపగడపకు తిరిగిన అనుబంధం తనదన్నారు. ఆరోజు టీఆర్ఎస్ పార్టీ చూపించిన అభ్యర్ది గెలుపుకోసం తాను అన్ని విదాల కష్టపడి పనిచేశానని చివరకు అక్కడ కూడా తనకు అన్యాయం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు శ్రీనన్నగా ఎంతో అప్యాయతతో తనను ఆదరిస్తున్నారని ప్రతి ఒక్కరికి అన్ని విదాలా తన ప్రాణం ఉన్న వరకు సహాయ సహకారాలు అందిస్తావనన్నారు. రాజశేఖర్‌రెడ్డి అబిమానులుగా నా గురించి ఏమి తెలియని రోజుల్లోనే మధిర నియోజకవర్గ ప్రజలు అదే విధంగా ఖమ్మం జిల్లా ప్రజలు వైఎస్ఆర్ సీపీ తరుపున ఎంపీగా గెలిపించి తమ అబిమానాన్ని చాటుకున్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా ఖమ్మం జిల్లాలో తన తరుపున నిలబడే ప్రతి అభ్యర్దిని గెలిపించాలని కోరారు. ప్రజాబిష్టం మేరకే తన నిర్ణయం ఎప్పుడూ ఉంటుందని ప్రజల దీవెనలే నన్ను ముందుకు నడిపిస్తాయాన్నరు. ఆత్మీయ సమ్మెళనానికి ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు బ్రహ్మయ్య, స్వర్ణకుమారి, ఎర్రుపాలెం జడ్పీటీసీ కవిత, వివిధ మండలాల ఎంపీటీసీలు, సర్పంచులు, బోనకల్ మండల సర్పంచులు సైదా నాయక్, మందడపు తిరుమలరావు, వెంకటేశ్వర్లు, నాయకులు ఉమ్మినేని కృష్ణ, కిరణ్, బాగం నాగేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, ఏలిఏలు, తమ్మారపు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు ఫిబ్రవరిలో పట్టాల పంపిణీ

**పట్టాల పంపిణీకి అధికారులు సిద్దంగా ఉండాలి**

**వీడియో కాన్ఫరెన్స్ మంత్రులు రాథోడ్ సత్యవతి, ఇంద్రకరన్‌రెడ్డి**



**ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త ః**

పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ పిబ్రవరి నెలలో జరిగేలా అధికారులు సన్నద్ధం చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం గిరిజన అభివృద్ధి శాకల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఆల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్దాయి ఉన్నతస్దాయి అధికారులతో కలిపి జిల్లా కలెక్టర్‌తో పోడు భూముల కంటి వెలుగు మన ఊరు మన బడి పామ్ అయిల్ సాగు, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు జీవో 58,59 ఐడీఓసీలపై వీడియోసమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.... పోడు భూముల సమస్యకు సంబంధించి సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఇప్పటికే క్షేత్రస్దాయిలో 100శాతం సర్వే, గ్రామ సభలు పూర్తి చేసామన్నారు. ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాలు పంపినీ కార్యక్రమం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అడవులను సంరక్షిస్తూనే చట్టానికి లోబడి సాగుచేస్తున్న గిరిజన గిరిజనేతర రైతులకు పోడు భూముల పట్టలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా మరొకమారు సమీక్షించుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు. ఈ సందర్బంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ అర్హులందరికి పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్‌లకు సంబందించిన డీఎల్‌సి మాడ్యుల్స్ ఈ రోజు నుండి అందుబాటులోకి వస్తాయని, రెండు రోజుల్లో ఎస్‌డిఎల్‌సి నుంచి వచ్చిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్‌లను సీఎస్ ఆదేశించారు. గ్రామ సభల తీర్మానాలు ఎస్‌డీఎల్‌సి మధ్య ఉన్న గ్యాప్ పై జిల్లాలో కలెక్టర్‌లు సమీక్షించాలని, గిరిజనులకు సంబందించి చట్టం ప్రకారం రెండు ఆదారాలు ఉంటే తప్పనిసరిగా ఆమోదించాలని సీఎస్ పేర్కొన్నారు. పోడు భూముల పట్టాల కోసం వచ్చిన దరఖాస్తు తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో కలెక్టర్‌లు ముందస్తుగా ఎస్‌డిఎల్‌సి పూర్తి చేసిన ధరఖాస్తులను ఆమోదించి ఫిబ్రవరి 6నాటికి పోడు భూముల పట్టాలు ప్రింటింగ్ పూర్తి చేసి ముఖ్యమంత్రి నిర్ణయించే తేది నుండి పంపిణీ కోసం సన్నద్ధంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రజల దశాబ్దల కలను ప్రభుత్వం సాకారం చేస్తూ పట్టాలు పంపినీ చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలని ఎస్‌డిఎల్‌సి హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు, తిరస్కరించిన దరఖాస్తులను కలెక్టర్‌లు మరోమారు పరిశీలించి మార్గదర్శకాలు ప్రకారం రెండతు ఆదారాలు ఉంటే9 ఆమోదించాలని సీఎస్ ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటి వెలుగు, టీచర్ల బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ మన ఊరు, మన బడి ఆయిల్ పామ్ సాగు అంశాలపై కలెక్టర్‌లతో సీఎస్ చర్చించారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 12,81,774మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2,94లక్షల మంది రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 2,05లక్షల మంది ప్రజలకు ప్రిస్కిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశమన్నారు. జిల్లాలో ఉన్న క్వాలీటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలని, వారి పీడ్ బ్యాక్ తీసుకుని కలెక్టర్‌లు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన టీచర్ల బదిలీలు పదోన్నతులు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగే విధంగా కలెక్టర్‌లు కట్టుదిట్టమైన చర్యలు తీఉకోవాలని జిల్లాలో ఉపాధ్యాయులు నుంచి అబ్యంతరాలు పిర్యాదు స్వీకరణకు గ్రీవెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం ప్రత్యేకంగా మెడికల్ బోర్డు సదరం క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1న పండుగ వాతావరణంలో ప్రారంభించాలని విద్యార్ధులు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలని ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 57వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పెంచడం జరిగిందని, మార్చి చివరి నాటికి మరో 60వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్‌కు సంబందించిన 5వేల ఎకరాల డీప్ ఇరిగేషన్ సంబందించి 18వేల ఎకరాల బిల్లులు వెంటనే సమర్పించాలని 24గంటలో చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని 20వేల ఎకరాల భూమిలో త్వరగా డ్రిప్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అందుబాటులో ఉన్న నిధులు పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్‌కు సీఎస్ సూచిచంఆరు. రాష్ట్రవ్యాప్తంగ 17సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ప్రతి ప్రభుత్వం కార్యాలయం తప్పనిసరిగా ఐడీఓసి నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... పోడు భూములు పట్టల పంపిణీకి సూచనల ప్రకారం సంసిద్దంగా ఉన్నట్లు తెలిపారు. మన ఊరు మన బడి కింద పూర్తిస్దాయిలో పనులు చేపట్టి మోడల్ పాఠశాలలను పండుగ వాతావరణంలో పున: ప్రారంభం చేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమంపై ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. జీవో 58క్రింత 3198, జీవో 59క్రింద 1617దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. జిల్లాలో టీచర్ల బదిలీలు పదోన్నతులకు సంబందించి సీనియార్టీ జాబితా ఖాళీల జిబితా ఆన్‌లైన్‌లో నమోదు చేసామని, మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పరిశీలిందామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్ మధుసూదన్, డీఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాద్, సూర్యనారాయణ, డీఈవో సోమశేఖరశర్మ, డీఎం అండ్ హెచ్‌వో డా॥ బి మాలతి, డిటిడబ్ల్యువో కృష్ణనాయక్, హార్టీకల్చర్ ఎడి కె అనిత, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఇద్దరు నూతన డైరెక్టర్లు

**- డైరెక్టర్ (పా)గా బలరాంకు అధనపు బాధ్యతలు**





**కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో ఇద్దరు నూతన డైరెక్టర్లను నియమిస్తూ సింగరేణి సీఎండీ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండేళ్లుగా ఖాళీగా ఉన్న ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ పోస్టుతో పాటు మంగళవారంతో ఖాళీ అవుతున్న డైరెక్టర్ (ఒపీ) పోస్టును భర్తీ చేసేందుకు ఇద్దరు నూతన డైరెక్టర్లను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. మణుగూరు జీఎంగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర్‌రెడ్డిని డైరెక్టర్ (పీపీ)గా, అడ్రియాలా ప్రాజెక్టులో జీఎంగా విధులు నిర్వహిస్తున్న ఎన్‌వీకే శ్రీనివాస్‌ను డైరెక్టర్ (ఆపరేషన్స్)గా నియమించారు. బుధవారం నుంచి వీరు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) చంద్రశేఖర్ పదవీ కాలం మంగళవారంతో పూర్తి అవుతుంది. ఆయన పదవీ విరమణ చేసిన తరువాత డైరెక్టర్(పా) పదవిని ప్రస్తుతం డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఉన్న బలరాంకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు.

# మహానీయుల స్మరణ

**నూతన కలెక్టరేట్‌లో అమరుల దినోత్సవం వేడుకలు**

**ఖమ్మం, జనవరి 30, ప్రభాతవార్త ః**

అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి త్యాగాలను స్మరించుకుంటూ, సోమవారం ఐడివోసిలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, జిల్లా అధికారులు 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జాతిపిత మహాత్మాగాంధీ అమరులైన సోమవారం అమర వీరుల దినోత్సవం చేపడుతున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహానీయులను స్మరించుకొని వారి జీవితాలతో స్పూర్తి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత, ఎన్ మధుసూదన్, డీఆర్వో శిరీష, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి నారాయణకు నివాళి అర్పించిన మదన్‌లాల్

**వైరా, జనవరి30,ప్రభాతవార్త:**

వైరా మండలం విప్పలమడక గ్రామంలో పారుపల్లి నారాయణ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి నారాయణ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాలి అర్పించిన వారిలో మేడా శ్రీనివాసరావు, పారుపల్లి నాగం, మేడా రాంబాబు, పోతినేని మాలకొండయ్య, దేవబత్తిని కృష్ణారావు, పారుపల్లి రమేష్, పారుపల్లి వెంకటేశ్వరరావు, జగ్గయ్య, కిలారు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కామినేని సావిత్రమ్మకు నివాళి అర్పించిన బానోతు మదన్‌లాల్

**వైరా, జనవరి30,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కామినేని సావిత్రమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో దొంతెబోయిన గోపియాదవ్, షేక్ సైదులు, గాలి శ్రీనివాస్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు,వల్లెపు రాము, ఆదూరి ప్రేమ్‌కుమార్, కొమ్ము సైదులు,తోటకూర వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధి వర్ధంతి

**వైరా, జనవరి30,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతిని వాసవి మండపంలో ఘనంగా నిర్వహించారు. గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు మాట్లాడుతూ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానాయకుడు సమస్త విశ్వానికి సందేశం ప్రబోధించిన జాతిపిత మహాత్మాగాంధి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, నంబూరి శ్రీనివాసరావు, డాక్టర్ కోటయ్య, గజ్జల కృష్ణమూర్తి, పెనుగొండ ఉపేంద్రరావు, కొల్లా రాంబాబు, పిచ్చిరెడ్డి, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతులపై దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి



ఖమ్మం జనవరి 30 ప్రభాతవార్త

న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహుజన న్యాయవాదులపై జరిగిన దాడిని ఖండిస్తూ సమీక్ష సమావేశం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. న్యాయవాదులపై దాడిలో ప్రధాన నిందితుడైన సీపీఐ నాయకుడు కర్నాటి భాను ప్రసాద్, అతని కిరాయి గుండాలను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కేంద్రంగా ఈ సంఘటనపై ఉద్యమం చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ని, హోం మినిస్టర్, మానవహక్కుల కమిషన్, మహిళా కమిషన్, లోకాయుక్త వారిని, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రులను, ఎస్సీ, బీసీ కమిషన్‌ని కలవడానికి సిద్ధమైనట్టు తెలిపారు. నిందితులను అరెస్టు చేసే వరకు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజా సంఘాల వేదిక, చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు, జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం,

భద్రునాయక్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బేడ బుడగ జంగం సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎదురుగట్ల చిట్టిమల్లు, ఆర్‌పీఐ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి నకరికంటే సంజీవరావు, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కొరెపల్లి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, గాదరి బాబు, షేక్ మస్తాన్, టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల దిలీప్, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, ఐ నరసింహారావు, సునీల్, ప్రణయ్, గోపి, ఎదురుగట్ల అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



పినపాక ప్రభాతవార్త:

మండల పరిధిలోని దూగినేపల్లి, చెగార్శల, జానంపేట గ్రామపంచాయతీలోని పలువురు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డిల చేతుల మీదుగా సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జానపేట గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను, చేగర్శల చెందిన ఒక లబ్ధిదారునికి కళ్యాణ్ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా ఆడపిల్లల తల్లిదండ్రులకు పెద్ద దిక్కుగా ఉంటూ ఆడపడుచుల కళ్యాణానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో కూడా లేవని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తెలంగాణ రాష్ట్రం ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వీరభద్రం, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, స్థానిక సర్పంచ్‌లు మహేష్, నాగేశ్వరరావు, ఎంపీటీసీ హరీష్, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, కార్యకర్తలు గాండ్ల అశోక్, శాఖముడి నిఖిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే రేగా

-శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన రేగా
-మండలం వైపే ప్రత్యేక దృష్టి
-మారుమూల గ్రామాల ప్రజలు రేగావైపే
-బిఆర్ఎస్ పార్టీలోకి 20 కుటుంబాలు చేరిక



ఆళ్ళపల్లి, ప్రభాతవార్త :

మండలంలో ఎన్నడూ చూడని విధంగా మారుమూల గ్రామాల సైతం అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సోమవారం మండలంలో వెంకటాపురం, సీతానగరం, బోడాయకుంట వాగులపై రూ.15 కోట్ల 50 లక్షల నిర్మిస్తున్న బ్రిడ్జిలకు శంకుస్థాపన రూ.50 లక్షలతో మండంలో ఉన్న గ్రామాలలో వేసి రోడ్లుకు ప్రారంభోత్సవాలు చేశారు. అలానే మర్కోడు, వెంకటాపురం గ్రామలలో 20 కుటుంబాలు బిఆర్ఎస్ చేసే అభివృద్ధి పథకాలను చూసి రేగా కాంతారావు ఆధ్వర్యంలో కండవాలు కప్పుకున్నారు. మర్కోడు రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలమైన ఆళ్లపల్లి మండలంలో గతంలో ప్రజలకు రహదారులు లేక గ్రామాలకు వెళ్లాలంటే వాగులు వంకలు వర్షాకాలంలో చాలామంది వాగులలో గల్లంతైన చరిత్ర ఉంది ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈ ప్రాంతం వాసి కాబట్టి ఒక గిరిజన బిడ్డ గిరిజనుల పడుతున్న పరిస్థితులను సలించి తట్టుకోలేక తను ఎమ్మెల్యే అయినకా నుండి ఆళ్లపల్లి మండలంలో ప్రతి గ్రామంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు లేదా గ్రామానికి వాగులు, వంకలు ఏమైనా ఉంటే బ్రిడ్జిలు అనేక ప్రభుత్వ పథకాలతో ఈ మండలంలో ముందుకు తీసుకుపోవడంతో ప్రజలు పూర్తిగా రేగా కాంతారావువైపే బిఆర్ఎస్ పార్టీ వైపే పూర్తిగా మొగ్గు చూపుతున్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చే ప్రభుత్వ పథకాలు మన మండలంలో ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ ఫలాలను ప్రతి ఇంటికి చేరేలా మన రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరుగుతుందని ప్రజలు ఆనోట ఈనోట అనుకోవడం జరుగుతుందని, ఏది ఏమైనా ప్రభుత్వం ప్రజలవంతనే ప్రజలకు అందుబాటులోనే గుర్తుండేలా ప్రతి పథకం ద్వారా గుర్తు చేస్తూనే ఉంది ఏది ఏమైనా ఈసారి బార్ఎస్ పార్టీపై ప్రతి ఒక్కరు మొగ్గు చూపుతున్నారని అనడంలో ఆశ్చర్యం లేదు. ఏది ఏమైనా మండలంలో ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకి ప్రతి గ్రామ గ్రామాన మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలతో సత్కరించి అర్సానీయులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, ఎంపీడీవో మంగమ్మ, తహసిల్దార్ మహమ్మద్ సాదియా సుల్తానా, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమరం వెంకన్న, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహారావు, కోఆపరేటివ్ చైర్మన్ గోగ్గల రామయ్య, సర్పంచులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎంపిక

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:




సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా బ్రహ్మానందం, ఆకుల వెంకన్నలను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా తోకల రమేష్, జాఫర్, మోతుక్కూరి మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శిగా గౌని నాగేశ్వరరావు, అశోక్, యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తోడటి నాగేశ్వరరావు, మొగిలి మనోజ్, శోభ, కోశాధికారిగా పోశంతో పాటు మరో 14 మంది సభ్యులతో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరితో ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా టి.శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

## స్మశానవాటిక స్థలానికి అనుమతి మంజూరు చేయాలి



కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలంలో ముస్లీం శ్మశాన వాటికకు స్థలాన్ని కేటాయిస్తూ తహసీల్దార్ పంపిన నివేదిక ఆమోదిస్తూ వెంటనే ఆదేశాలు జారీ చేయాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌ను కోరారు. చుంచుపల్లి మండల పరిధిలో ముస్లీంల స్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలని, గత ఏడాది ఇదే ప్రజావాణజలో కలెక్టర్‌ను కోరగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహసీల్దార్‌కు చెప్పడంతో సర్వేనంబర్ 137/1లో గల ప్రభుత్వ భూమి నుంచి ఎకరం స్థలాన్ని కేటాయిస్తూ ఆమోదం కోసం నక్షతో పాటు ఆర్డీవో ద్వారా నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపించి మూడు నెలలు గడుస్తుందని అన్నారు. స్పందించిన కలెక్టర్ తదుపరి ఆదేశాలకు ఆర్డీవోకు ఎండార్స్ చేశారు.

## బీఎంఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు సన్మానం



కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:

మంగళవారం నాడు పదవీ విరమణ చేయనున్న డైరెక్టర్ (పా) చంద్రశేఖర్‌ను బీఎంఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. హెడ్డాఫీస్‌లో సోమవారం రాత్రి డైరెక్టర్‌ను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, యాదగిరి సత్తయ్య, పవన్‌కుమార్, చింతల సూర్యనారాయణ, ఎం.ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్‌లో కొత్తపదవులు



కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:

రామవరంలోని టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో సోమవారం రాత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూనియన్ అధినాయకత్వం ఆదేశాల మేరకు ఈ మధ్య కాలంలో కొత్తగా పదవులు వచ్చిన బీవీ సత్యరమేష్ సెంట్రల్ కమిటీ మెంబర్, లింగాల జోసెఫ్, బి.రాజేశ్వరరావు, వల్లాల శంకర్‌లు జీఎం స్ట్రక్చర్డ్ కమిటీ మెంబర్లుగా, టి.నాగార్జు, ఎం. రామకృష్ణ బ్రాంచి కమిటీ మెంబర్లుగా, గద్దె మురళీకృష్ణ పిట్ కార్యదర్శిగా పదవిలోకి వచ్చారు. రజాక్ వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, చిలక రాజయ్య, గౌస్, శనగరపు శంకర్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, సుద్దాల నరసింగం, డి.శేఖర్‌బాబు, సదానందం, జల్లి కిరణ్‌లు పాల్గొన్నారు.




# భద్రాద్రిలో మహాత్మగాంధీకి ఘననివాళి

భద్రాచలం, (ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో భారతదేశ జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి,అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు సంఘాలు ఘననివాళులు అర్పించారు. పట్టణంలోని గాంధీజీ, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి మౌనం పాటించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో అధికారులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి శ్రద్ధంజలి ఘట్టించారు. ఈ సందర్భంగా ఏపీవో డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ .. స్వాతంత్య్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరుల త్యాగనిరతికి ప్రగతిగా వారిని స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి భీం, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, విద్యుత్ శాఖ అధికారి మునీర్‌పాషా, క్రీడల అధికారి డాక్టర్ వీరునాయక్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు అర్పించి, భారత్ జోడో యాత్ర ముగింపుకు మద్దతుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ప్రసంగించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సరెళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ల రాము, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎం.డీ.అరిఫ్, బాబాజీ, మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత, వసిమా, హసీనా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఎన్‌జీవోస్ కార్యాలయంలో టిఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, ట్రెజరర్ పడిగ నరసింహారావు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ నాగభూషణం, టీఎన్‌జీవోస్ ప్రెసిడెంట్ నరసరావు, సత్యనారాయణ ప్రసంగించారు.

## చర్లలో జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం

చర్ల, (ప్రభాతవార్త :



చర్ల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శ్రీధర్ అధ్యక్షతన కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కుష్టు వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని, చర్మం మీద స్పర్శ లేని రాగి రంగు మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చు, వ్యాధి నిర్ధారణ చేయించుకుని ఉచితంగా చికిత్స పొందవచ్చునని తెలిపారు. ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాల మౌనం పాటించారు. సభికులందరిచే కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ఎంపీపీ గీదా కోదండరామయ్య, జడ్పీటీసీ మడకం పద్మజ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కుమారి చైతన్య, హెచ్‌ఎం.సత్యనారాయణ, డీపీఎంవో చింతా సత్యనారాయణ, ముత్యాలరావు, హెచ్‌ఈవో వేణుగోపాల్‌కృష్ణ, వైద్యసిబ్బంది, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి యూనియన్ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

సారపాక, (ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని సోమవారం ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్, టీఆర్‌ఎస్ కేవీ ఆధ్వర్యంలో సారపాక ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. తొలుత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్య్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించి శాంతియుత మార్గంలో స్వాతంత్య్రం తీసుకొచ్చిన మహానేత అన్నారు. ఈ కార్యక్రమంలో పూదోట అంతయ్య, బాల్‌రెడ్డి, పోటు నరసింహారావు, ఇన్నయ్య, రమేష్, బిష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, దామోదర్, వెంకట్‌రఘు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :

సారపాక గ్రేటర్ మరియు వనిత సారపాక వారి ఆధ్వర్యంలో సోమవారం మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సారపాక సెంటర్లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంచర్ల వీరభద్రరావు, కార్యదర్శి బచ్చు సతీష్, పచ్చి పులుసు లక్ష్మీతేజ, కోశాధికారి కేదారిశెట్టి సోమేశ్వరరావు, కంరాల సింధు, జిల్లా సమాయ కార్యదర్శులు పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, కేతేపల్లి ప్రవీణ్, భూమా వెంకట చంద్రశేఖర్, పచ్చిపులుసు లలితకుమారి, రేపాక రాజ్యలక్ష్మి, పాలెపు రామకృష్ణ, గోకవరపు సత్యనారాయణ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారులకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలి

### -కేవీపీఎస్ మండల కార్యదర్శి మచ్చా రామారావు

చర్ల, (ప్రభాతవార్త :



మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సంతపాకల ఆవరణంలో సోమవారం మండల పూజారుల సంఘం పూనెం వీరన్న అధ్యక్షతన పూజారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి మాట్లాడుతూ .. పూజారులుగా ఉన్న వారిని ప్రభుత్వం గుర్తించి వారికి సర్టిఫికేట్ ఇవ్వాలని, వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మొదట పూజారుల ఆధ్వర్యంలో సంతపాకల నుండి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తహసిల్దార్ భరణి బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. తొందరలోనే మీ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి సర్టిఫికేట్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. గిరిజన సంఘం అధ్యక్షులు వరదల వరలక్ష్మి, మండల ఐద్వా కార్యదర్శి పాడువుగంటి సమ్మక్క, సీఐటీయూ నాయకులు శ్యామల వెంకట్, పూజారుల కమిటీ సభ్యులు, త్రిమూర్తులు, కణితి మహేష్, జగపతిరావు, పూజారి ప్రమీల, పూనెం వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ చైర్మన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



సీనియర్ రాజకీయ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ తలకాయల వెంకటేశ్వరరెడ్డి ఆదివారం రాత్రి మరణించారు. సోమవారం వెంకటేశ్వర్‌రెడ్డి పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు సందర్శించి ఘనివాళులు అర్పించారు. తాటి వెంకటేశ్వర్లు వెంట సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, గుజ్జుల క్రాంతిరెడ్డి, ఎడమకంటి రోసిరెడ్డి, గొల్లమారి రత్నారెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రాందాస్, మాజీ సర్పంచ్ రామ్‌దాస్, విత్తనాల రామకృష్ణ, దుప్పటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక ప్రగతికి పల్లెలే పట్టుకొమ్మలు

### -గోవిందాపురం టూ భక్తచింతలపాడు వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన

### -సర్పంచ్ తెల్లం వరలక్ష్మి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దేశం ఆర్థికంగా ప్రగతి చెందాలంటే పల్లెలే పట్టు కొమ్మలుగా ఉండాలని, పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న గోవిందాపురం నుండి ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న భక్తచింతలపాడు గ్రామం వరకు కేంద్ర నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. పల్లెలు అభివృద్ధి చెందాలంటే మౌళిక సదుపాయాలు ఎంతో ముఖ్యమని, పల్లెల్లోకి వెళ్ళే రహదారులు, అభివృద్ధి చెందుతేనే, పల్లెలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గోవిందాపురం నుండి భక్తచింతలపాడు వరకు నూతనంగా నిర్మిస్తున్న ఈ రహదారి వల్ల ఆయా గ్రామాలకు చెందిన ప్రజలకు మండల కేంద్రానికి వెళ్ళే మార్గం సుగమయం అవుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం హరికృష్ణ, తెల్లం ఆదయ్య, నర్సయ్య, సంఘాల భద్రయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గ్రామాల్లో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామాలలో రూరల్ హోప్ ఫౌండేషన్ అండ్ ఇండిగేనస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం వలస గొత్తికోయ కుటుంబాలకు దుప్పట్లను, దోమతెరలను పంపిణీ చేశారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న మానుగట్ట, ములకనాపల్లి గొత్తిగుంపు గ్రామాల్లో నివసిస్తున్న వలస ఆదివాసీలకు చెందిన 58 కుటుంబాలకు ప్రతి ఇంటిని 4 దుప్పట్లు దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యుడు కొర్సా రామకృష్ణ మాట్లాడుతూ .. వలస ఆదివాసీలకు అండగా ఫౌండేషన్ పనిచేస్తుందని, వివిధ సేవా కార్యక్రమాల్లో ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే పాల్వంచ పట్టణం దగ్గరలో ఉన్న గిరిజన చారిటీ హస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తామని వారికి తెలిపారు. ఈ సందర్భంగా మడకం భారతి మాట్లాడుతూ .. గిరిజనులు అభివృద్ధి సంఘాలంటే అందరూ పిల్లల్ని చదివించాలని, తద్వారా గిరిజన హక్కులు, సమాజంపై పట్టు కలుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమేష్, నాగమల్లేష్, చంటి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మదిర శివాలయం అభివృద్ధి పాలకులకు పట్టదా...?

## తక్షణమే అవసరమైన పనులు చేపట్టాలని వాసిరెడ్డి డిమాండ్

*మధిర,జనవరి 30, ప్రభాతవార్త :*

దక్షిణ కాశీగా పేరొంది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మధిర మృత్యుంజయ స్వామి ఆలయ అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించకపోవడం శోచనీయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం అన్నారు. మధిర పట్టణంలోని వైరా నది సమీపంలో వెంచేసి యున్న మృత్యుంజయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పునర్ నిర్మాణ అబివృద్ధి పనులు ఆయన స్దానిక నాయకత్వంతో కలిసి పరిశీలించారు. దాతలు సహకారంతో ఆలయ కమిటీ చైర్మన్ నేతృత్వంలో పునర్ నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా ఆలయ ప్రతిష్ట ప్రాముఖ్యత పెంపొందిందని అన్నారు. అయితే మున్సిపల్ పాలకవర్గం అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న అసంబద్ధ నిర్లక్ష్యం విధానం వల్ల పట్టణంలోని మురికి నీరంతాకు ఎదురుగా ఉన్న



ఏటిలో కలపడం ద్వారా అపిరశుభ్రత వాతావరణానికి అలవాలంగా మారిందని విమర్శించారు. భక్తుల మనోభావాలకు విఘ్నాతం కలిగేలా ఉన్న ఈ పైప్‌లైన్‌ను ఆలయ పరిసరాలకు దూరంగా వదిలేలా చర్యలు చేపట్టాలని అనేకమార్లు తమతో పాటు ఇతర రాజకీయ పార్టీలు మున్సిపల్ పాలకవర్గానికి స్దానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. త్వరలోనే ఆలయంలో నిర్వహించబోతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట ఉపాలయాల ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే స్వామివారి శివరాత్రి మహోత్సవ జాతర నిర్వహించాల్సి ఉన్న నేపథ్యంలో కూడా మున్సిపాలిటీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంను తీవ్రంగా తప్పుపట్టారు. ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం పాలకవర్గం ప్రజా ప్రతినిధులు స్పందించి ఆలయ పరిసరాల్లో మురుగునీటి దుర్గంధం లేకుండా శాశ్వత ప్రాతిపధికన చర్యలు చేపట్టాలని, త్వరితగతిన శివరాత్రి నాటికి పనులు పూర్తి చేయాలని డా॥ వాసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లాది హన్మంతరావు, 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, మక్కెన నాగేశ్వరరావు, కొంకా రమేష్, మాగం ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

*మధిర, జనవరి 30, ప్రభాతవార్త :*

జాతిపిత మహత్మగాంధీ వర్ధంతిని మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమాఆర్క హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత్ జూబో యాత్ర ముగింపు సంరద్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై మధిర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జాతీయ జెండాని ఎగురవేసి రాహుల్‌గాంధీ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ... జాతిపిత మహాత్మాగాంధీ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించారన్నారు. గాంధీ మార్గంలోనే కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 145రోజుల పాటు రాహుల్‌గాంధీ 4వేలకు పైగా కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు. హాత్సే హాత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి



రాహుల్‌గాంధీ సందేశాన్ని వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెష్ కమిటీ అద్యక్షుడు చావా వేణు, మిరియాల వెంకటరమణ గుప్తా, దారా బాలరాజు, పులిబండ్ల చిట్టిబాబు, తూమాటి నవీన్‌రెడ్డి, పారుపల్లి విజయకుమార్, కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, బానోత్ వెంకటరమణ నాయక్, ఆదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకోర్టులో అధికారులతో సమీక్షించిన జిల్లా జడ్జి




*కొత్తగూడెం లీగల్, జనవరి 30 - ప్రభాతవార్త:*

జిల్లా కోర్టులో జిల్లా అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షించారు. క్రిమినల్ కేసుల వివరాలు, కేసుల్లో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టే విధానం, వారెంట్ల పెండింగ్, విధానం గురించి పోలీసుఅధికారులతో స్టేషన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు భానుమతి, ఆడెపు నీరజ, బత్తుల రామారావు, పబ్లిక్ ఫస్ట్ రూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవీడీ లక్ష్మీ, మీర్జా, ఫిరోజ్ఉ పాల్గొన్నారు.

## పెన్షన్ అదాలత్‌పై సమావేశం

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

పెన్షన్ అదాలత్, ట్రైపార్టైట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని సోమవారం జీఎం జక్కం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల పెన్షన్, సీఎంపీఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్‌వోటు జీఎం నారాయణరావు, డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, రాజశేఖర్, చిరంజీవి, సీనియర్‌పీవోలు మజ్జి మురళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుల పరిష్కారంలో అధికారులు శ్రద్ద చూపాలి



*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించారు. వాటిని పరిశీలించి వివిధ శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన



*బోనకల్, జనవరి 30, ప్రభాతవార్త :*

జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనపై అన్ని గ్రామాలలో అవగాహన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేజీబీవిలో అవగదాహన నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డా॥ వి స్రవంతి పాల్గొని అవగాహన కల్పించారు. సీహెచ్‌వో పి శ్రీనివాసరావు చిరునోముల గ్రామంలో క్యాంపులో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపల్, సూపర్‌వైజర్స్, టీ స్వర్ణమూర్తి, రాజ్యలక్ష్మీ, గ్రామాలలోని అవగాహన కార్యక్రమంలో ఎఎన్‌ఎంఎస్, ఆశాలు పాల్గొన్నారు. సోమవారం నుండి ఫిబ్రవరి వరకు గ్రామాలలో ఎవరికైన స్పర్శలేని మచ్చలు గుర్తించిట్లేతే వెంటనే ఆశాలను, ఎఎన్‌ఎంస్‌లు తెలియజేయాలని లేదా పీహెచ్‌సీ వైద్యాధికారి సంప్రదించి నివృత్తి చేసుకోవలెను. నిర్ధారణ అయినవారికి 6నెలలు ఉచితంగా పీహెచ్‌సీలో మందులు ఇవ్వబడునని తెలిపారు.

## పౌర హక్కుల దినోత్సవం



*బోనకల్, జనవరి 30, ప్రభాతవార్త :*

ఆళ్ళపాడు గ్రామంలో సర్పంచన మర్రి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడుతూ.... పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఆళ్ళపాడు గ్రామ దళితవాడలో నిర్వహించిన సామవేశంలో ప్రతి ఒక్క పౌరుడు అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకొని స్వేచ్ఛ సమానత్వం హక్కులను విధి విధానాలను తమ సేవా కార్యక్రమాల కోసం తమ విధుల గురించి గానీ అవసరమైన రీతిలో వారి విధివిదానాలను వ్యక్తిగతంగా కాపాడుకోవాలని మధ్యవర్తిత్వం లేకుండా దళిరి వ్యవస్థ లేకుండా హక్కులను ఉపయోగించుకొని తమ జీవన విధానాలను కొనసాగించుకోవాలని మూడ నమ్మకాలు చేతబడులు గ్రామాల్లో లేకుండా చూసుకోవాలని మూడత్వాలకు పోకుండా పౌర హక్కుల సంఘ శ్రేయస్కారంతో పౌరహక్కు చట్టాలను ఉపయోగించుకోవాలని పలువురు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బోనకల్ మండలం ఎంపీడీవో వేణుమాదవ్, సబ్ ఇన్సిపెక్టర్ కవిత, డిప్యూటీ తహశీల్దార్ శ్వేత,ఆ ర్ఐ సత్యనారాయణ, మండల హెల్పర్ సొసైటీ వార్డెన్ కార్యదర్శి పరశురాం, పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

వడ్డెరలను బీసీ జాబితా నుంచి తొలగించి ఎస్టీలోకి చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు ోమవారం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి తమ నిరసన తెలిపారు. అత్యంత వెనుకబడిన తమ కులానికి ఒక ఫెడరేషన్ ఏర్పర్చి వెయ్యి కోట్లు నిధులు ఇవ్వాలని, వడ్డెర్లకు బండ క్వారీలపై పూర్తి హక్కు కల్పించాలని, వృత్తిలో మరణిస్తే వారి కుటుంబాలకు రూ.20 లక్షలు ప్రమాదబీమా కల్పించాలన్నారు. పూరిగుడిసెలు, డేరా గుడారాలలో నివసించే మా వడ్డెరలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుర్గా రావు, గండికోట దేవేందర్, రాంబాబు, పుల్లారావు, శ్రీను, జి.శ్రీను, వెంకట్, అయిలయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల నమ్మకానికి అనుగుణంగా సేవలందిస్తాం

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:




సమైక్యత, సహనంతో కూడిడి దేశాన్ని నిర్మించుకునేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అప్పుడే నాటి మహనీయుల ఆశయాలను నెరవేర్చిన వారమవుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్‌నగర్ కాలనీ, ఎదురుగడ్డ పంచాయతీల స్థాయి ప్రజా చైతన్య సదస్సులు ఆయా పంచాయతీ కేంద్రాల్లో ఆయన మాట్లాడుతూ... బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ లాంటి సంస్థలు ప్రజల మధ్య మతం పేరుతో విద్వేశాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే కుట్రలకు పాల్పడుతున్నాయని, ఇలాంటి మతోన్మాద శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, రత్నకుమారి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి: కామేష్

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపి అనంతరం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో స్వర్ణలత బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల్లో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా, పంచాయతీ రాజ్ చట్టాలకు విరుద్ధంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా భూ బదలాయింపులు చేసి పరోక్షంగా వెంచర్లు వేసిన వారికి సహకరించే విధంగా వ్యవహరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, అల్లకొండ శరత్, జెట్టి ఆనందరావు, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## సీడీపీవోకు సన్మానం

చంద్రుగొండ, జనవరి 30 - ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బెస్ట్ సీడీపీవోగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సీడీపీవో నిర్మలజ్యోతిని సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. మండలంలోని పోకలగూడెం సెక్టార్ అన్నారం తండా (మేకల తండా) అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌లో సీడీపీవో నిర్మలాజ్యోతి పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమయపాలన పాటించాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉండేలా చూడాలని, ఆరోగ్యలక్ష్మీ భోజనం మోనూ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, 22 మంది టీచర్లు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన కొత్త డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 30 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారిగా ఎన్ఎస్ఎస్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మోడల్ స్కూల్స్ రాష్ట్ర కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యాశాఖాధికారిగా వచ్చారు. ఈ మేరకు కలెక్టర్ అనుదీప్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ప్రస్తుతంజరుగుతున్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించి ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## ఏసీడీ పేరుతో అదనపు వసూళ్లు వెంటనే ఆపివేయాలి

- ఎన్డీ ఆధ్వర్యంలో నిరసన

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



అడ్వాన్స్ కన్జప్షన్ డిపాజిట్ (ఏసీడీ) పేరుతో విద్యుత్ వినియోగదారుల నరుంచి అదనపు వసూలు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలపై పెనుభారాలు మోపడం ఆపకపోతే బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటాన్ని చవిచూడాల్సి వస్తుందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్ హెచ్చరించారు. భజన మందిర్ సమీపంలోని కొత్తగూడెం విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట సబ్ డివిజన్ కమిటీ నాయకుడు మోత్కూరి మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై అడ్వాన్స్ కంజప్షన్ డిపాజిట్ డ్యూ పేరుతో అక్రమంగా అదనపు వసూలు విరమించుకోవాలని కోరారు. ఏసీడీ పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలపై వేల రూపాయాలు దండుకోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే ఏసీబీ బిల్లులు ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉద్యమాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, చలమయ్య, సంజీవ్‌రావు, రాజు, సుధాకర్, పాషా, శంకర్, రాములు, వెంకటేశ్వర్లు, రవి, శ్రీను పాల్గొన్నారు.

## ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గాంధీ వారసులే

సుజాతనగర్, జనవరి 30 - ప్రభాతవార్త:

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గాంధీజి వారసులేనని, రాహుల్ పాదయాత్రతో దేశ రాజకీయాల్లో పెనుమార్పు రానుందని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో గాంధీజి వర్ధంతిని నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర విజయవంతం అయిన సందర్భంగా పార్టీజెండాను ఎగురవేశారు. సుజాతనగర్ మండల కేంద్రంలోని శివాలయంలో, చర్చి, మసీదుల్లో సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపుడి రాజశేఖర్, ఎండీ కరీంపాషా, కసనబోయిన లక్ష్మణ్, కట్టెబోయిన శివ, గుండేటి వెంకటరమణ, మూడ్ రాందాస్, చిమట చంద్రయ్య, తెల్లబోయిన వెంకటేష్, జయమ్మ, తేజావత్ శ్రీనివాస్, చిన లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## భారత్ జూడో యాత్ర ముంగిపునకు సంఘీభావం

ములకలపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :



భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా సంఘీభావం తెలుపుతూ హాత్ సే హాత్ జోడోయాత్ర ఫిబ్రవరి 6వ తేదీవరకు జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సుబ్బనపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోండ్రు భాస్కర్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత జూడో యాత్ర ముగింపు సందర్శంగా వారి యాత్రకు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 6న ప్రారంభంకానున్న హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోండ్రు భాస్కర్, దుబ్బా మల్లప్ప, శ్రీను, రాజారావు, నర్సింహారావు, బండి నాగేశ్వరరావు, సడియం రవి, కోర్సా వెంకటేష్, సున్నం వీరభద్రం, ప్రసాద్, దుబ్బా సురేష్, యాసం లక్ష్మణ్, సడియం వీరాస్వామి, కుక్కమూడి వంశీ, సడియం నర్సింహారావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకు ఘన నివాళి

-భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా జెండా ఆవిష్కరణలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

శాంతి అహింసా అనే ఆయుధాలతో దేశాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువనేత బట్టా విజయ్‌గాంధీ అన్నారు. మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ యంత్రాంగం సమన్వయంతో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బట్టా విజయ్‌గాంధీ మాట్లాడుతూ .. దేశ సమైక్యతకై, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంకంగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర నేటితో సుమారు 4వేల కిలో మీటర్లు విజయవంతంగా ముగించుకుని నేడు కాశ్మీరులో ముగించుకుంటున్న నేపథ్యంలో యాత్రకు మద్దతుగా, సంఘీభావంగా కాంగ్రెస్ శ్రేణులంతా ఆయా కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు చేస్తూ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, మండల అధ్యక్షుడు ధూగ్గెంపూడి కృష్ణారెడ్డి, టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, మండల నాయకులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, మైనారిటీ విభాగ నాయకులు మొహమ్మద్ ఖాన్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు బట్టా విజయ్‌గాంధీ, భజన సతీష్‌కుమార్, కణితి కృష్ణ, మహిళా నాయకురాళ్లు బర్ల నాగమణి, బోడా దివ్య, పలువురు కాంగ్రెస్ సర్పంచులు తాటి వీరాంజనేయులు, ఎసీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల నాయకులు, ఐఎన్‌టియుసీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో సంబంధించి రూ.77,08,925 విలువైన 77 కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ రామకృష్ణ, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, అంబుల వేణు, నళిని జయంతి మసూద్, సుజాత, కూరపాటి విజయలక్ష్మీ,



గుమ్మడెల్లి కల్యాణి, వనచర్ల విమల, పల్లపు లక్ష్మణ్, శ్రీనివాసరెడ్డి, తంగెళ్ల లక్ష్మణ్, కంచర్ల జమలయ్య, సమైక్య, మునిగడప పద్మ, విజయ్, సత్యనారాయణ చారీ, ఆమని, తలుగు అనీల్, భూక్యా శ్రీను, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన అమరుల స్మరణలో రెండు నిమిషాలు మౌనం

*పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆదేశానుసారం సోమవారం కేటీపీఎస్ 5,6 దశల ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టీజన్లు, అకౌంట్స్ స్టాఫ్, ఉద్యోగులు అందరూ కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## మైనర్ బాలికల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై పోక్సో కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, జనవరి 30 - ప్రభాతవార్త:*

అక్రమంగా వ్యక్తిగత ప్రయోజనాలను పొందడం కోసం ఇద్దరు మైనర్ బాలికలపై అనైతిక అక్రమ రవాణాతో పాటు లైంగిక దోపిడి చేసిన తొమ్మిది మందిపై పోక్సో కేసు నమోదైనట్లు త్రీటౌన్ సీఐ అబ్బయ్య తెలిపారు. గత ఏడాది జూలై 5వ తేదీన కొత్తగూడెం గణేష్‌బస్తీ ఇంటి నంబర్ 6-11-93లో ఫిర్యాదుదారురాలు డీసీపీవో మట్టా హరికుమారి విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చేయగా మహ్మద్ షారూక్ ఖాన్, మహ్మద్ అస్గర్ హుస్సేన్, భూక్యా సారయ్యల సహాయంతో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న బానోత్ కరుణ, బోనం రాణిల నుంచి ఇద్దరు మైనర్ బాలికలను రక్షించారు. అయితే విటులు అయిన దండు వెంకటేశ, గుత్తుల ప్రవీణ్, గారగుల రాజేష్, ఢీకొండ గణేష్, యాసారపు కల్యాణ్, అంజత్ ఖాన్, పడీగ ప్రశాంత్, ఢీకొండ శరత్‌నాథ్, షేక్ రషీద్‌లు అందరూ బాధితులు మైనర్లు అని తెలిసినప్పటికీ వారిపై లైంగిక దాడి చేశారని తగిన ఆధారాలతో పై వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

## దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలి

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*



దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రజావాణికి వచ్చే దివ్యాంగులు, వృద్ధులు గంటల తరబడి నిరీక్షించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఉదయం 11 గంటలకు వచ్చిన దివ్యాంగులు మద్యాహ్నం 1.40 గంటలకు కలెక్టర్‌ను కలవాల్సి వచ్చిందని, తమ ఇబ్బందులను గుర్తించి ప్రత్యేకంగా ప్రజావాణిని నిర్వహజంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, రజియా సుల్తానా, వెంకటేశ్వరరావు, లాలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

*చుంచుపల్లి, జనవరి 30 - ప్రభాతవార్త:*



స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో టీ సప్లయ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న కళావతికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం అందించారు. రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగముని నాయక్, వివిధ శాఖాధిపతులు, సిబ్బంది సమక్షంలో రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు.

## అర్హులైన వారందరికీ క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలి

*కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రభుత్వం జీవో నంబర్ 76 ప్రకారం క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని, 2014 లోపు ఇంటి నంబర్లు ఉన్న అర్హులైన వారికి పట్టాలు జారీ చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అగర్వాల్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతాకుమారికి మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపిం చారు. సర్వే నంబర్ 141, 142, 143లో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాల ని, ఈ సర్వే నంబర్లలో కొన్ని ఇళ్లు కూలిపోయాయని, కూలీ నాలీ చేసుకు నే వారు మరలా ఇళ్లు కట్టించుకునే స్థోమత లేదని, అలాంటి వారికి కూడా పట్టాలు ఇవ్వాలన్నారు. ఇంటి పట్టాలు ఇవ్వడం వల్ల వారు బ్యాంకు రుణాలు పొంది మరలా ఇల్లు కట్టించుకునే వీలు ఉంటుందని, దీనిపై అవగాహన లేక కొంత మంది అధికారులు వారి ధరఖాస్తులను తిరస్కరించారని, గతంలో కూడా అదే విధంగా రిజెక్టు చేశారని, ఇప్పటికైనా స్పందించి మరలా ఈ సమస్యలు రాకుండా చూడాలని కోరారు.

## ఎడవల్లి ఆధ్వర్యంలో గాంధీజి వర్ధంతి వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*



టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర చివరిరోజు సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, గున్నారపు నాగేందర్, జలీల్, కొప్పుల రమేష్, చారి, వెలేటి వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణ, ఫైజుద్దీన్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, రాంనాయక్, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, రాంమూర్తి, సందీప్‌లు పాల్గొన్నారు.



## సబ్‌కి యోజనా... సబ్‌కా వికాస్‌పై నేడు సమావేశం

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో ప్రజల ప్రణాళిక ప్రచారం 2022 సబ్‌కి యోజనా సబ్‌కా వికాస్‌లో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా, మండల, పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసేందుకు మంగళవారం సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో విద్యాలతో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పలు సంఘాల ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

*పాల్వంచ, జనవరి 30 - ప్రభాతవార్త:*



గాంధీజి వర్ధంతి సందర్భంగా బాపూజీ నగర్‌లోని మహాత్మాగాంధీ ఫౌండేషన్ వద్ద మహాత్మాగాంధీ యూత్ ఆధ్వర్యంలో, వాసవీ క్లబ్, వనిత క్లబ్, ఆర్యవైశ్య మహాసభ, వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్లలోని జాతిపిత మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... గాంధీజి ఆశయాలు అహింస విధానాలు, చాలా గొప్పవని అన్నారు. మన దేశంలో జన్మించడం మన అదృష్టమని, వారి ఆశయాలతో మనం పాలుపంచుకోవాలని అన్నారు. చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, జూపల్లి దుర్గాప్రసాద్, ఆలపాటి ప్రసాద్, ఉప్పల వెంకటేశ్వర్లు, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన సీపీఐ కౌన్సిలర్లు

*కొత్తగూడెం టౌన్, జనవరి 30 - ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి రూ.115 కోట్లు నిధులు తీసుకొచ్చిన సందర్భంగా సీపీఐ కౌన్సిలర్లు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. పుష్పగూచ్చులు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, సత్యనారాయణ చారీ, విజయ్, సమైక్య, మునిగడప పద్మ, భూక్యా శ్రీను, మాచర్ల శ్రీను, పిడుగు శ్రీను పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*




మణుగూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు, బీరం సుధాకర్‌రెడ్డి, కొర్స ఆనంద్, పెనుగొండ సాంబశివరావు, వరలక్ష్మీ, సౌజన్య, సత్యనారాయణ, రాంమూర్తి, గోవర్ధన్, రాములు, మాధవరావు, లతీప్, పాష, వేణు, శివ, నాగరాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో గాంధీజి వర్ధంతి

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*



నూతనంగా ప్రారంభించిన ఐడీవోసీ కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల త్యాగ నిరతికి ప్రతీకగా గాంధీజి వర్ధంతిని పురస్కరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ధర్నాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*



వచ్చే నెల 1న మండల కేంద్రాల్లో ధర్నాలు, 7న కార్మిక శాఖ మంత్రి నివాసానికి రాయభారం కార్యక్రమం జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అధర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు కోరారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా మోటార్ వెహికిల్స్, పెండింగ్ క్లైమ్స్ నిధులు విడుదల చేయాలన్నారు. ఇతర పెండింగ్ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నాలు, కార్మిక శాఖ నివాసానికి రాయభారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పేదల జీవితాల్లో వెలుగులు

*కరకగూడెం,ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 12 రోజులు నుండి కరకగూడెంలో కంటి వెలుగు కార్యక్రమంలో సుమారు 12 వందల మందిని పరీక్షించి అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేసినట్లు వైద్యులు తెలిపారు..

**ప్రజలు కంటిపరీక్షలు చేయించుకోవాలి**

**డా.దుర్గానరేష్ కరకగూడెం**

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. ప్రతి




ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి. దృష్టి లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో పెట్టుకుని వారికళ్లల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం పేరుతో ప్రజలందరికి కళ్ల పరీక్షలు చేస్తుంది. గ్రామానికి వైద్య సిబ్బంది వచ్చిన రోజు ఎన్ని పనులు ఉన్న మానుకోని కంటి పరీక్ష చేయించుకోవాలి.

# ఎమ్మెల్యే రేగా మాటలు అసత్యమైనవి, అసందర్భమైనవి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేనీ సుదర్శన్‌రావు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు**

*భద్రాచలం ప్రభాతవార్త:*

రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టులకు నామినేటెడ్ పోస్టులు ఇస్తే సరిపోతుందని, కమ్యూనిస్టులను చులకన చేస్తూ టిఆర్ఎస్ పార్టీ విఫ్ రేగా కాంతారావు మాట్లాడడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మాజీ ఎంపీ మిడియం బాబురావు తీవ్రంగా ఖండించారు. పొత్తులు ఖరారు అయినట్లు మాట్లాడడం అసత్యమైనవి అసందర్భమైనవి అన్నారు. కీలక బాధ్యతల్లో ఉన్న నేతలు వాస్తవాలు మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఎంబి.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణస్థాయి జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ..




మతతత్వశక్తులకు అవకాశం లేకుండా చూడవలసిన బాధ్యత కమ్యూనిస్టులదేనని, మత ప్రాతిపదికన ప్రజలను చీల్చేందుకు బిజెపి కుట్ర చేస్తుందని, మతత్వ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినాక పేదరికం రోజురోజుకీ పెరుగుతుతున్నాయని వారు అన్నారు. నరేంద్రమోడీ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ దేశాన్ని అప్పులు పాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపిని నిలువరించే దానిలో భాగంగానే బార్ఎస్‌తో కలిసి సిపిఎం పనిచేయడానికి సిద్ధమయిందని, అర్థం చేసుకులేని రేగా కాంతారావు అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. పొత్తులున్న లేకున్నా భద్రాచలం నియోజకవర్గంలో సిపిఎం పోటీ చేస్తుందని, పార్టీ కార్యకర్తలు అకుంటిత దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు బి.కుసుమ, డి.లక్ష్మిజ్యోతి, జీవనజ్యోతి, సిహెచ్ మాధవరావు, కుంజా శ్రీనివాస్, ఎస్డి పిరోజ్, ఎస్ రామకృష్ణ, జి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

శ్రీ సమ్మక్క దేవత ఆదిశక్తి స్వరూపిని అని, సిరిమల్లె గ్రామంలో చందా వారి వంశంలో జన్మించి వివాహం త్వరలో తన ఏకైక పుత్రిక సారక్కతో కలిసి మేడారం గ్రామంలో ఓ స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో చిరు మల్ల శ్రీ సమ్మక్క సారక్క జాతర ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే ఉత్సవాల యొక్క వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సమ్మక్క దేవత



జాతర వివాహ మహోత్సవము, ఈ సంవత్సరం కరకగూడెం మండలం సిరిమల్లె గ్రామంలో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జాతీయ ఆదివాసీ వేల్పుల సమ్మేళనము, ఆదివాసీ సాంస్కృతిక కళాకారుల కోలాహలంతో ఉత్సవాలు జరుగుతాయని, అలాగే ఫిబ్రవరి 2వ తారీఖున శ్రీ సమ్మక్క దేవత శ్రీ పగిడిద రాజుగార్ల వివాహ ఉత్సవాలను ప్రజలందరూ తిలకించి అమ్మవారి దీవెనలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ చందా లింగయ్య దొర, మాజీ జెడ్పి చైర్మన్ వాసం రామకృష్ణ దొర, ఉత్సవ కమిటీ కన్వీనర్ గుగ్గల రామకృష్ణ, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు, కొమరం శ్రీను, వాసం అంజిబాబు, వజ్ర నగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ తర్వాతనే సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు

**- విలేఖరుల సమావేశంలో డైరెక్టర్ చంద్రశేఖర్**

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాతనే కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు వర్తించాయని డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడిన తర్వాత కారుణ్య నియామకాల పేరుతో 14,801, వివిధ నోటిఫికేషన్ల ద్వారా 4500లకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కోసం రూ.358 కోట్లను ఖర్చు చేశామన్నారు. ఒక్కో కార్మికుడికి సగటున రూ.3.11 లక్షలను సంక్షేమం కోసం వెచ్చించామన్నారు. రానున్న ఐదేళ్లలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు.




డైరెక్టర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 9 ఏరియాల్లో 219 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను నిర్మించి ఉత్పత్తి చేస్తున్నామని, దీనిద్వారా 540 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశామన్నారు. ఈ సమావేశంలో జీఎం పర్సనల్‌లు ఆనందరావు, బసవయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త :** మన జాతిపిత, మనకు స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులలో ముఖ్యమైన నాయకుడు ఆయన మహాత్మాగాంధీ వర్ధంతి సోమవారం సందర్భంగా మా సాయిగణేష్ నగర్ వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మునికి నివాళజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తెల్లకుంట్ల ఓంకార్, సెక్రటరీ రాయపూడి పణిరాజ్‌కుమార్, ట్రెజరర్‌బి విశ్వనాధం, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆపీసర్ తెల్లకుంట్ల ధనుంజయ, నగర ఆర్యవైశ్య కోశాధికారి దేవకీ శ్రీనివాస్, గౌరవ సలహాదారు శ్రీరామ ప్రభాకర్ శ్రీశెట్టి, ఆర్గనైజేషన్ సెక్రటరీ యుగంధర్, వమీడియా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ భద్రయ్య, సభ్యులు అతిమామముల శ్రీనివాస్, బిక్షమ్మయ్య,లు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న ప్రతి ఒక్కరికి క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

**- ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రాజేంద్ర ఖమ్మం పట్టణంలోని రాజేంద్ర ప్రాథమిక పాఠశాలలో గాంధీ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా అద్యక్షురాలు సిద్దంశెట్టి నాగమణి కార్యక్రమానికి హాజరై మహాత్మాగాంధీకి పూలమాల వేసి 2నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, భానుచందర్, షరీఫ్, నాగలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 1న ఛలో కలెక్టరేట్ జయంప్రదం చేయండి

## ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి జి రామయ్య పిలుపు

**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త :** భవన నిర్మాణరంగంలో తెలంగాణ రాష్ట్రంలో 20లక్షలకు పైగా కార్మికులు ఉన్నారని వారికి 12లక్షల మందికి మాత్రమే లేబర్ కార్డులు ఉన్నాయని మిగిలిన 8లక్షల మందికి కార్డు లేక సంక్షేమ పథకాలు అందడం లేదని ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి జి రామయ్య సోమవారం ఆరోపించారు. ఖమ్మం బైపాస్ రోడ్‌లో అడ్డాపై ప్రచార సభలో జి రామయ్య మాట్లాడుతూ.... నిర్మాణరంగ కార్మికులు పట్టణాలలో నగరాలలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామాలలో నిర్మాణ పనులు లేక పట్టణాలకు వలన వెలుతున్నారని వలస వెళ్ళిన చోట ఉండటానికి గూడు లేని స్థితి అద్దె చెల్లించలేని




పరిస్థితి ఏర్పడుతుందని, అడ్డాలపై ఎటువంటి షెడ్లు లేవని, ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ అందమైన బిల్డింగులు కడుతున్నారని వారికి మాత్రం బ్రతుకు గ్యారెంటీ లేదని వారు ఆరోపించారు. కావున కార్మికుడికి ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సహజ మరణానికి రూ. ఒక లక్షా 30వేలు నుండి 5లక్షలకు పెంచాలని, ప్రమద మరణానికి రూ. 6 లక్షల నుండి 10లక్షల వరకు పెంచాలని, 60సంవత్సరాలు నిండిన వారికి రూ. 6వేలు పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదే విధంగా కార్మికులు ధఖాస్తు చేయించుకున్న క్లైమ్‌లు వేలాదిగా పెండింగ్‌లో ఉన్నాయని, సత్వరమే పరిష్కరించాలని, కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై ఫిబ్రవరి 1న తెలంగాన ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టరేట్‌ను భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ పటేల్, వెంకట్రావు, నరేష్, లక్ష్మయ్య, రాజా, రాము, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వెళ్ళే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు కేటాయించాలి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో సోమవారం జరిగిన ప్రజాపరిరక్షణ సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ .. 2023 ఫిబ్రవరిలో దుమ్ముగూడెం మండలంలో జరగబోయే సమ్మక్క, సారలమ్మ జాతరకు అలాగే దుమ్ముగూడెంలో ఫిబ్రవరి 6 నుండి 14వ తేదీ వరకు జరగబోయే శ్రీముత్యాలమ్మ జాతర్లకు పెద్దమొత్తంలో భారీ సంఖ్యలో భక్తులు అమ్మవార్ల జాతరకు వెళ్ళారు. కావున భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన నడపాలని భక్తులు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో పిలకా లక్ష్మణ్‌రెడ్డి, పిలకా రాము, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.శివారెడ్డి, ఎస్.చిన్నారెడ్డి, పీ.శ్రీరామ్‌రెడ్డి, మారేడు శివాజీ, పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉపాధ్యాయుల ఎస్ఆర్ వెరిఫికేషన్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 30 - ప్రభాతవార్త:**



ప్రస్తుతం జిల్లాలో ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యా యులు సోమవారం కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తమ ఎస్ఆర్ వెరిఫికేషన్ చేయించుకున్నారు. బయాలజీలో 143 మందికి 125 మంది, సోషల్ స్టడీస్‌లో 365 మందికి 258 మంది పాల్గొని వెరిఫికేషన్ చేయించుకున్నారు. పెండింగ్‌లో ఉఉన్న వారికి రేపు కూడా వెరిఫికేషన్ ఉంటుందని డీఈవో చెప్పారు.

# విద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలి-ఎస్ఎఫ్ఐ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ సోమవారం ప్రకటన ద్వారా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రజా, వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారనీ తెలంగాణ రాష్ట్రంలో చూసుకుంటే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవని, రాష్ట్రంలో దాదాపు మూడువేల కోట్ల దాక స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటినీ ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు కట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నదని వరన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను దృషిలో పెట్టుకుని ఇప్పుడు జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే విద్యార్థి ఉద్యమాలు తప్పవని అన్నారు.




# రాహూల్‌జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్‌కు పూర్వవైభవం

## -దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహత్మగాంధీకు నివాళులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వలన కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని, రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అదికారం చేపట్టడం ఖాయమని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు అన్నారు. రాహూల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర ముగింపు సందర్భంగా లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతిపిత మహత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మీనగరంలో ఉన్న కిట్స్ క్యాప్టివేషణ్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ యూత్ సెక్రటరి లంక శివకుమార్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ సోడి చలపతి, జిల్లా సోషల్‌మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, నాయకులు కల్లూరి గోపి, లంకా సంపత్, కొంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారాయిగూడెంలో నేటి నుండి శ్రీసమ్మక్కసారలమ్మ మినీ జాతర

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మల మినీ జాతర మంగళవారం నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 3వ తారీఖు వరకు చిన్న జాతర నిర్వహించేందుకు జాతర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మర పరిచారు. మంగళవారం మండమేలుటతో జాతర ప్రారంభం అవుతుందని, ఫిబ్రవరి 01వ తేదీన జాతరమ్మ గద్దెకు రావడం, 02వ తేదీ సమ్మక్క గద్దెలకు రావడం, 03వ తేదీ అమ్మవార్లకు భక్తులు మొక్కుబడులు చెల్లించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ తెలిపింది. దేవరబాలలుగా సోడి శాంతమ్మ, అచ్చమ్మలు వ్యవహరించనున్నారు. గిరిజనుల ఇలవేల్పులు అయిన శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తదితర రాష్ట్రాల నుండి భక్తులు, మారాయిగూడెం వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జాతర కమిటీ తెలిపింది.






## రైతులు త్వరగా ధాన్యం కేంద్రాలకు తరలించాలి

**-మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*



ప్రభుత్వం ఇచ్చిన గడువు సమీపిస్తుందని రైతులు త్వరగా ధాన్యం తయారు చేసి కేంద్రాలకు తరలించాలని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మండలంలోని గొల్లకొత్తూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు పండించిన ధాన్యం ఇంకా రైతుల వద్దనే ఉందని, వరి నాట్లు వెనక్కి వేయడం వల్లన ధాన్యం ఇప్పుడే తయారు అవుతుందన్నారు. సొసైటీ సీఈఓ జ్ఞానదాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత వర్ధంతి

*అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త.*



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం కాంగ్రెస్ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ వర్ధంతి రోజున రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగింపు కావడం దేశానికి శుభపరిణామమని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం తథ్యం అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు కొండాబత్తుల ఉపేందర్, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, గుర్రం చెన్నయ్య, పాములు, చెంచల రాము, కరుణ మోసిన్, బొల్లం ఐలయ్య, ఫకీరయ్య, సబ్కా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ వర్కర్ల సమ్మెకు ఐఎఫ్‌టీయూ మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు సోమవారం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. యాజమాన్యం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆంగోతు మంగిలాల్, యాకయ్య, ఎర్రయ్య, నర్సింహారావు, బాబురావు, బాబు, వెంకటేశ్వర్లు, బుచ్చిరాములు, రవికుమార్, శంకర్‌నాయక్, గురుమూర్తి, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, గోపి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మహా శక్తిగా మాదిగల ఐక్య వేదిక

**-వచ్చే నెల 10 వేల మందితో ఆత్మీయ సమ్మేళనం**

**-మాదిగల ఐక్య వేదిక పినపాక నియోజకవర్గ అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*




మణుగూరు మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ మాదిగల ఐక్య వేదిక కార్యాలయాన్ని కుర్రి రాజేశ్వరరావు, జర్నలిస్టు మాచర్ల శ్రీనుల చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదిగల ఐక్య వేదిక నియోజకవర్గ అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తి, కార్యదర్శి గద్దం నాగేశ్వరరావులు మాట్లాడుతూ మహాశక్తిగా మాదిగల ఐక్య వేదిక అని, అన్ని రంగాల్లో మాదిగలు ఎదగాలని, ఐక్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా మండల కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో 35వేల మంది మాదిగలు ఉన్నారని, అందర్ని ఐక్యత చేయడమే ఐక్య వేదిక ప్రధాన లక్ష్యమని అన్నారు. ఫిబ్రవరిలో 10 వేల మందితో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు మణుగూరు పట్టణంలో 7వేల మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. రానున్న రోజుల్లో అందరం ఐక్యంగా అన్ని హక్కులు సాధించుకుంటామని తెలిపారు. ఈ ఐక్య వేదిక మాదిగ జాతిని రక్షించుకుని ముందుకు సాగుతుందన్నారు. మణుగూరులో మాదిగల ఐక్య వేదిక కార్యాలయాన్ని ప్రారంభించడమంటేనే ఐక్యతకు నిదర్శనమన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇస్సంపల్లి కృష్ణ, నల్లగట్ల రఘు, సిద్దెల తిరుమలరావు, పొడుతూరి విక్రమ్, గొల్లపల్లి నరేష్, లింగంపల్లి రమేష్, కేసుపాక నర్సింహారావు, మిర్యాల నర్సింహారావు, ఇసం శ్రీను, రాజబాబు, ఆవులూరి రమేష్, గద్దల సాంబ, అశోక్, తోకల మోహన్‌రావు, కొడారి వెంకటేశ్వర్లు, ఇల్లందుల సురేష్, పొడుతూరి ప్రసాద్, నైనారపు నాగేశ్వరరావు, సుధీర్, మందపాటి రాజు, కలగూర శంకర్, కుమారస్వామి, గంగాధర్, పాపారావు, మహేష్, నాగరాజు, శివ, కాటూరి రాము, రుద్రనాగరాజు, సొంటె కుటుంబరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిలోతమకు న్యాయంగా దక్కాల్సిన వాటా ఇవ్వాలంటూ రోడ్డుపై బైటాయింపు

*మణుగూరు రూరల్,జనవరి 30 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని రామానుజవరం గ్రామ పంచాయితీలో నివాసం ఉంటున్న సిరికొండ అన్నదమ్ముల ఆస్తి పంచాయితీ రోడ్డుకెక్కింది... సోమవారం బాధితుడు సిరికొండ నాగేశ్వరరావు తనకు న్యాయంగా రావాల్సిన ఆస్తిలో వాటా ఇప్పించాలంటూ మణుగూరు-ఏటూరునాగారం. రామానుజవరం ప్రధాన రహదారిపై బైటాయించాడు. సిరికొండ వెంకయ్య తన తండ్రి, అన్న సిరికొండ వెంకట్రావ్ ఇద్దరు కలిసి తనకు రావల్సిన ఆస్తి ఇవ్వకుండా నీకు ఆస్తిలో హక్కు లేదు అంటూ.. తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుగా సంబంధిత అధికారుల చుట్టూ, గ్రామ పెద్దల చుట్టూ తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. నా పొలంలో నాట్లు పెట్టొద్దని చెప్పిన దౌర్జన్యంగా నాపై దాడి చేస్తున్నారన్నారు. మణుగూరు ఓ ప్రైవేట్ పాఠశాలలో విధులు నిర్వహించే తనపై సోమవారం ఉదయం దాడికి ప్రయత్నించి బైక్‌పై నుండి కింద పడేవేయడమే కాకుండా తన చేతులో ఉన్న బ్యాగ్, లంచ్ బాక్స్ సైతం తీసుకు వెళ్లారని ఆరోపించాడు. తనకు ఇద్దరు ఆడ పిల్లలని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామపెద్దలు న్యాయంగా ఆస్తిలో తనకు రావల్సిన వాటా ఇప్పించాలని కోరుతున్నాడు.



## పీఆర్సీ ఆందోళన విజయవంతం చేయాలి

**-టీఎస్‌పీఈ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ-2022 సాధన కోసం జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీఎస్‌పీఈ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. ఆయన సోమవారం మణుగూరులో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల 1న నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు, 2న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమం అనంతరం జెన్కో యాజమాన్యం వైఖరిని బట్టి తదుపరి కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వి.ప్రసాద్, బి.రవిప్రసాద్, సీహెచ్ రాజబాబు, నరేష్, దయాకర్, హేమ్లా నాయక్, వీరస్వామి, రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*



ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13 వరకు లెప్రసీ సర్వే నిర్వహించనున్నట్లు మణుగూరు పీహెచ్‌సీ డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఆయన సోమవారం మండలంలోని కూనవరం గ్రామంలో స్పర్శ లెప్రసీ అవగాహన ఉద్యమం ప్రారంభించారు. సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీ కోటేశ్వరరావు, లింగ్యానాయక్, దయామణి, రాంప్రసాద్, ఉమేష్, లక్ష్మీ, చంద్రకుమార్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 141బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్

*అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త*

భద్రాచలంలోని 141బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఎఫ్,జి కంపెనీలు మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మారుమూల ప్రాంతమైన గొందిగూడెం కొత్తూరు పంచాయతీలోని గుండ్లమడుగులో సివిక్ యాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ శ్రీ ప్రశాంత్‌దార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అందులో భాగంగానే పేదలకు దోమతెరలు, వస్త్రాలు, దుప్పట్లు, విద్యుత్ సౌకర్యం లేనిచోట సోలార్‌లైట్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా వుండాలని, కష్టపడి పనిచేసుకుంటూ



జీవనశైలిని మార్చుకోవాలని, ముున్ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్వాపురం సీఐ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సహకరించాలని, అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా వుండాలని, మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు చేపడతామని, అనుమానిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే మాకు సమాచారం తెలియజేయాలన్నారు. అనంతరం గొందిగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎలకలగూడెం, గుండ్లమడుగు గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, టీషర్ట్స్, చీరెలు, దోమతెరలు, సోలార్ లైట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ, సెకండ్ కమాండర్ లతీఫ్‌కుమార్ సాహో, కమల్‌వీర్ యాదవ్, అసిస్టెంట్ కమాండర్ హేమంత్ కుమార్ శర్మ, రాజ్‌కుమార్, అశ్వాపురం ఎస్సై నాగూల్‌మీరా, సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్లు సత్యనారాయణ, సాగర్ మల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడి విద్యుత్తు ఛార్జీలు రద్దు చేయాలని ధర్నా




**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఏసీడీ విద్యుత్తు ఛార్జీలు రద్దు చేయాలని, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు విస్తున్నామని తెలుపుతూ అప్రకటిత కోతలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లెందు మండలంలోని పలు సబ్ స్టేషన్ల ముందు సోమవారం ధర్నా చేశారు. మండల పరిధిలోని సుభాష్‌నగర్, లచ్చగూడెం, కొమరారం సబ్‌స్టేషన్ల ముందు న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి బొగ్గారపు సంగయ్యలు మాట్లాడుతూ రూ.33 వేల కోట్లు విద్యుత్తు శాఖకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిందని, విద్యుత్తు వినియోగదారులపై అడ్వాన్స్ కంజంక్షన్ డిపాజిట్ పేరుతో పరోక్షంగా సంవత్సరంలో అనేకమార్లు అధనపు విద్యుత్తు ఛార్జీలను వసూలు చేస్తున్నారని అన్నారు. ఏసీడీ చార్జీల భారం పేద మధ్యతరగతిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఏసీడీ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న కేసీఆర్ ప్రభుత్వం ఏసీడీ పేరుతో చార్జీలు వసూలు చేయడం అత్యంత హేయమైన చర్యని విమర్శించారు. ఇప్పటికైనా ఏసీడీ చార్జీలు రద్దుచేసి గత ఎన్నికల్లో కేసీఆర్ రైతులకు ఇచ్చిన ఉచిత విద్యుత్తు హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలతో ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఆయా సబ్‌స్టేషన్లలోని అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు, బానోత్ సంతు, మూడు మాలు, జోగ కృష్ణ, వజ్జ మధు, డి.మోహన్‌రావు, రామిశెట్టి నర్సింహారావు, గూళ్ల సైదయ్య, తొగర సామేలు, వాంకుడోత్ మోతీలాల్, కోడి శ్రీరాములు, బలగాని శ్రీను, రసాల లింగం, రేపాకుల శ్రీను, చంద్రు, కమటం వెంకన్న, ఇర్ప భద్రయ్య, కమటం మాధవ్, గణ్య, రాంమచందర్, ఎర్రయ్య, పల్లి సుధాకర్, పాపన్న, నర్సయ్య, పర్శిక రాజేశ్వరి, వేప రాణి, బొర్రయ్య, రేపాకుల వెంకన్న, బత్తుల వెంకన్న, పువ్వాకుల వెంకటేశ్, బాసాని వెంకటేశ్, విష్ణు, మూతి బుచ్చిరాములు, జీవన్, బిచ్చా, హచ్చా, కృష్ణ, చిన్న పాల్గొన్నారు.




## రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన గుడివాడ సోమలక్ష్మికి సోమవారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరీ చేయించి ఆదుకుంటున్నారన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి ఇచ్చి ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, వార్డు సభ్యులు అప్పలరాజు, పత్తి గడప నవ్య పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ 4జీ, ఎఫ్‌డీటీహెచ్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని బీఎస్ఎనల్ కన్స్యూమర్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆర్.ప్రభాకర్, డీజీఎం నవీన, ఏజీఎం గోవింద్‌లు తెలిపారు. సోమవారం స్థానిక టెఫోన్ ఎక్స్ఛేంజ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఎస్ఎల్ఎల్ సేవలకు వినియోగదారులు చేయూత నివ్వాలని ఆయన కోరారు. సమావేశంలో జేఈ డి. వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్లు సుభాష్, శ్రీనివాసరావు, సునీల్ పాల్గొన్నారు.

# ఇక కేంద్ర,రాష్ట్రంలో హస్తనిదే అధికారం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి**





**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జోడో యాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జడ్‌పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అన్నారు. యాత్ర ముగింపు సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలోకామేపల్లి మండలం కొత్తలింగాల క్రాసురోడ్డులో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలాకాన్ని సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. జాతీయ పతాకం తోపాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక కేంద్ర,రాష్ట్రంలో హస్తనిదే అధికారమని ధీమాను వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు ఫిబ్రవరి 6 నుండి 60 రోజుల పాటు నిర్వహించనున్న పాత్రయాత్రతో పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సహం లభించనుందన్నారు. విజయవంతంగా కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, బిసిసెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సర్పంచ్‌లు కిన్నెర నాగయ్య, దారావత్ బాలం, ఉపసర్పంచ్ బ.హాక్యా సునీతశ్రీరాములు, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ శివ, ఆలోత్ మోహన్, గండు సాగర్, నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు



**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం అబ్బాసపురం గ్రామానికి చెందిన భూక్యా శంకర్ కుమారుడు పవన్ కళ్యాణ్, రమాదేవిల వివాహం సందర్భంగా ఇరువురిని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, కొమ్మినేపల్లి పంచాయితీ మాజీ వైస్ ప్రెసిడెంట్ ధరావత్ లాలు, మాజీ వార్డు మెంబర్ బండి ఉపేందర్, గడ్డం రవీందర్, పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే హరిప్రియచే కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు కామేపల్లి రైతు వేదికలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహాశీల్దార్ కోట రవికుమార్ సోమవారం తెలిపారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆదూరి, దుద్దుకూరి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ



**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం సాతానిగూడెంలో దుద్దుకూరి రాంబాబు ఇటీవల మృతి చెందడంతో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాంబాబు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే విధంగా పండితాపురం గ్రామంలో ఆదూరి ప్రసాద్ తండ్రి నాగభూషణం మృతి చెందాడని తెలుసుకుని వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. అధైర్యపడొద్దు...అండగా ఉంటామని ఈ సందర్భంగా అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, నాయకులు యలమద్ది రవి, కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఎల్ హెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు బి.నాగేంద్రబాబునాయక్, డి.రవి, బి.రవి, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధితుల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు



**కామేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధితుల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు తోపాటు వారికి ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారుల ఇండ్లకు వెళ్ళి సోమవారం అందజేశారు. తేలూరి సైదమ్మకి రూ.24వేలు, షేక్ షబానాకి రూ.39,500లు చెక్కును అందజేశారు. ప్రతి లబ్ధిదారుడు, పేదలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కే దక్కుతుందన్నారు. ఈ చెక్కుల



పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర రాందాసునాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, వైఎస్ఎంపిపి అజ్మీరా విజయలక్ష్మీరాజునాయక్, ఎన్నమాల కృష్ణ, గండమాల లక్ష్మయ్య, ఎస్‌కె పాషా, వార్డు సభ్యురాలు అమరవోయిన రజిత, ఖాదర్ పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తుల నిధులకై ఎదురు చూపులు!

## "దర్జీ"ల అర్జీలు ..!!



అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలలో భాగంగా విద్యనభ్యసించే విద్యార్థులకు ఉచిత ఏక రూప దుస్తులు అందించడం జరుగుతుంది. ప్రతీ ఏడాది లాగా ఈ విద్యా సంవత్సర ఆరంభం కొంత ఆలస్యమైనప్పటికి ఏకరూప దుస్తులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని అందరి విద్యార్థులకు అందాయి. ఏకరూప దుస్తుల మంజూరి రెండు విడతలుగా జరుగగా కొన్ని ఇబ్బంది కర పరిస్థితులలో సైతం వాటిని కుట్టి విద్యార్థులకు అందించే బాధ్యత దర్జీలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1329 పాఠశాలల్లోని 76వేల మంది విద్యార్థులకు ఈ ఏకరూప దుస్తులను అందించాల్సి ఉండగా 71,400ల ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందించారు. జిల్లాలోని మండలాల వారీగా కొన్ని ప్రాంతాల్లో మహిళ సంఘాలు, మరికొన్ని మండలాల్లో టైలరింగ్ షాప్‌లు నిర్వహించుకునే దర్జీలు వీటిని కుట్టి పాఠశాలలో విద్యార్థులకు అందించారు. ఇప్పటి వరకూ నెలలు గడుస్తున్నా ఇప్పటివరకూ ఆ ఏకరూప దుస్తులకు సంబంధించిన కుట్టు కూలి ధరలు చెల్లించక పోవడం పట్ల దర్జీలంతా ఆయా మండలాల విద్యాధికారులకు అర్జీలు చేసుకుంటున్నారు. ఒక్కోక్క విద్యార్థికి 2జతల ఏకరూప దుస్తులు అందించాల్సి ఉండగా ఆ రెండు జతలకు ఒక్కో విద్యార్థికి కేవలం ప్రభుత్వం రూ.100లు మాత్రమే చెల్లిస్తుందని దీని ద్వారా ఒక్కోజతకు రూ.50మాత్రమే తమకు అందుతాయని టైలర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు జతల మీద అందించే ఈ రూ.100 కూడా సకాలంలో తమకు అందించడంలో ఉన్నతాధికారులు అలసత్వం వహిస్తున్నారని వారు వాపోతున్నారు. మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరలతో పోల్చుకుంటే రూ.100లకు రెండు జతలు కుట్టి అందించడం అనేది అసాధ్యమని అయినప్పటికి ఎన్నో కష్టాలు పడి వాటిని అందించినప్పటికి ఇప్పటికి కూడా ఆ నిధులు విడుదల కాలేదని వారు అంటున్నారు. సుమారు జిల్లా వ్యాప్తంగా ఈ ఏకరూప దుస్తుల కుట్టుకూలికి సంబంధించిన నిధులు సుమారు రూ.1కోటి దాకా రావాల్సి ఉందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దర్జీలకు రావల్సిన కుట్టుకూలి ధరలు తక్షణమే చెల్లించాలని వారంతా కోరుతున్నారు.

# పేటలో మహాత్మగాంధీ వర్ధంతి వేడుక





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: అశ్వారావుపేట మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీవిగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని కొత్తూరులో టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబుల ఆధ్వర్యంలో మహాత్ముని వర్ధంతి కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సా వ్రతంత్ర్య ఉద్యమంలో మహాత్ముని చేసిన సేవలు మరువలేని వని శాంతియుతమార్గంలో స్వాతంత్ర్య పోరాటం చేశారని అన్నారు. దేశం మొత్తం ఆయన వెనుక నిలిచిందన్నారు. అనంతరం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాలలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ శీమకుర్తి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, వగ్గెల పూజ, దేవరాజ్, పాషా, పాండురంగ, ఆర్యవైశ్య ప్రముఖులు, మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులు



అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త: జాతాపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులువనమా గాంధీ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాలని ఆయుధంగా చేసుకున్న మహాత్ముని అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోళ్ళ ముత్తయ్య, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా పుల్లయ్య, ఇనపనూరి జమలయ్య, చెన్నారావు, నర్సింహారావు, రాజు, రాములు,ప్రదీప్, గుప్తా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో "హలో శుభోదయం" లో జారె.!





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: నియోజవర్గ నాయకులు జారె ఆదినారాయణ సోమవారం పేటలో హలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా ప్రతీ వీధి ఇంటింటికి తిరుగుతూ అందరిని పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణంలోని వడ్డెరబజార్, పేరాయిగూడెం, పాత అల్లిగూడెం, మద్య అల్లిగూడెం, కొత్త అల్లిగూడెం ఆయన పర్యటించడం జరిగింది. పట్టణంలో పాత్రికేయులు పాశం రామారావు మాతృమూర్తి తిరుపతమ్మ ఇటీవల మరణించగా ఆయన ఇంటికి వెళ్ళిన జారె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు క్రీడాకారులకు వాలీబాల్ కిట్స్‌పంపిణీ చేశారు. పలువురితో మాట్లాడి వారి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అనంతారం గ్రామంలో ఇటీవల మరణించిన పాయం చిన్నకామయ్య దశ దిన కార్యక్రమానికి జారె హాజరై చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు పేట ఉప సర్పంచ్ రేమళ్ళ కేదర్‌నాద్, ప్రమోద్, అల్లాడి రామారావు, నండ్రు రమేష్, వేల్పుల సత్యనారాయణ, కుంజా శ్రీను, బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త: అన్నపురెడ్డిపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక శివాలయం ప్రాంగణంలో సోమవారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కల్లోజి అచ్చయ్య (సాక్షి), ప్రధాన కార్యదర్శిగా చంద్రదుర్గారావు (సూర్య),ఉపాధ్యక్షునిగా ఈదుల సురేష్ (ఆంధ్రప్రభ), ట్రెజరర్ గా రహీంపటాన్ (మన తెలంగాణా), గౌరవ అధ్యక్షునిగాసీతయ్య (వెలుగు), గౌరవ సలహాదారునిగా పర్సా నాగేశ్వరరావు (ఆంధ్రజ్యోతి)లను ఎన్నుకున్నారు. సభ్యులుగామాధవ (ఈనాడు), ఉమా మహేశ్వరరావు (వార్త), చెన్నారావు (నవతెలంగాణ), కిషోర్ (ప్రజాపక్షం), బాలయోగి(నమస్తే తెలంగాణా) కొనసాగనున్నారు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

# అశ్వారావుపేట వార్త



## మహాత్ముని సేవలు మరువలేనివి



దమ్మపేట, జనవరి 30 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ క్రమంలో బాపూజీ శాంతియుత మార్గంలో చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేట్ మల్లిపుల్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ రేగూరి హనుమంతరావు, ట్రెజరర్ పోలిశెట్టి శివకుమార్, జిల్లా క్యాబినేట్ సెక్రటరీ, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, వాసవిక్లబ్ అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ, పసుమర్తి వీరేశ్వరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పసుమర్తి రామ భద్రయ్య, దారా గోపి, ఖమ్మంపాటి సాయి పలువురు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలి

### ఎమ్మెల్యే మెచ్చాకు అంగన్‌వాడీల వినతి



దమ్మపేట, జనవరి 30 ప్రభాతవార్త: ఫిబ్రవరి 3వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడాలని, బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం చేరుకొని వారి సమస్యలను అంగన్‌వాడీలు వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలను కార్మికులుగా గుర్తించి గ్రాడ్యూటి సౌకర్యం కల్పించాలని కోరారు. 2017 నుండి రావల్సిన టిఎడిఎలు, ఇంక్రిమెంట్‌లు, ఇంచార్జి అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

బిఎల్‌ఓల డ్యూటీ నుండి అంగన్‌వాడీలను మినహాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలు సూరమ్మ, రాజ్యలక్ష్మి, జ్యోతి, జయ స్రవంతి, సుజాత, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలపై పెను భారం

## -అప్పుల రాష్ట్రంగా మార్చిన బిఆర్ఎస్ పాలన-రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ప్రభుత్వం
## -కాంగ్రెస్‌నేతలు రామ్మూర్తి నాయక్, మంజుల, భద్రునాయక్





**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 30**

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ఆర్థికంగా తీవ్ర భారం మోపిందని రాష్ట్ర పిసిసి సభ్యులు, వైరా నియోజక ఇంచార్జి దారావత్ రామ్మూర్తి నాయక్,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పిసిసి సభ్యులు దారావత్ భద్రూనాయక్‌లు అన్నారు. విద్యుత్ చార్జీల పెరుగుదలను నిరసిసూ సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్ సబ్ స్టేషన్ వద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో రెండు గంటలకు పైగా ధర్నా నిర్వహించి విద్యుత్ ఎఇ విజయ్‌కు విదు ్యత్‌సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటూ మయామాటలు చెప్పిన కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతి పాలు చేసారని ఆరోపించారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి ఆదాయ వనరుల సమీకరణతోనే కాలక్షేపం చేసినట్లు విమర్శించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజీల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు సతమతమౌతుంటే ఆరునెలలకోసారి విద్యుత్ చార్జీలను పెంచుతూ ముఖ్యమంత్రి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డెవలప్‌మెంట్ అడిషనల్ చార్జీల పేరుతో అత్యధికంగా బిల్లులు వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసు ్తన్నారన్నారు. మద్యం దుకాణాలను విచ్చలవిడిగా కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందజేస్తామంటూ ప్రగల్బాలు పలికి రోజుకు ఐదారు గంటలు కూడా త్రీఫేస్ ఇవ్వటం లేదని ఆరోపించారు. కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ధరలను పెంచుతూ రాక్షసపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్‌పార్టీయే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. నేడు అనేక గ్రామాలలో కాంగ్రెస్‌పట్ల ఆదరణ చూపుతున్నారని ఇందిరమ్మ రాజ్యం కావాలనే కోరుకుంటున్నారన్నారు. అనంతరం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద భారీ రాస్తారోకో నిర్వహించారు. గంటకు పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రజాసమస్యలపై పోరాడుతున్న తమకు సంఘీబావంగా ప్రజలు మద్దతు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు వాంకుడోతు గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పులసంభద్రం,ఈసాల వెంకటేశ్వర్లు, చాయాదేవి తాడ్వాయి రాములు, గమిడి నరసింహారావు, భూకా ్య తారాచంద్, గుగులోతు భద్రునాయక్, పిల్లలమర్రి లక్ష్మణ్, తేజావత్ కిష్ణ, పిల్లలమర్రి కార్తీక్, కోటేష్, వాంకుడోతు రవి, సురేష్, ఆవుల వెంకటేశ్వర్లు తేజావత్ బాబూరావు, గుగులోతు బిక్కులాల్, తాటి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, మాజీఎంపిటిసి అజ్మీర నారాయణ, గోవర్ధన్,తోటకూరి రాంబాబు, కమల, రాములు, కిషన్, వాంకుడోతు నరేష్ పాల్గొన్నారు.

# రాహుల్ జోడో యాత్రకు మంచి స్పందన





**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 30**

కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో భారత్ జోడో పాద యా త్రకు మంచి స్పందన లభించిందని టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ నాయకులు దారావత్‌రామ్మూర్తి నాయక్ అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన పాదయాత్ర దిగి ్వజయంగా ముగిసిన సందర్భంగా సోమవారం మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించిన రాహుల్ గాంధీ చరిత్ర సృష్టించారనా ్నరు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి కాంగ్రెస్‌కార్యకర్త రాహుల్‌ను ఆదర్శంగా తీసుకుని ఐకమత్యంగా పార్టీ కోసం పనిచేయాలన్నారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, మాజీఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పులసం భద్రం, ఈసాల వెంకటేశ్వర్లు, చాయాదేవి, తాడ్వాయి రాములు,నరసింహారావు, భూక్యా తారాచంద్, గుగులోతు భద్రునాయక్, పిల్లలమర్రి లక్ష్మణ్ తేజావత్ కిష్ణ, కార్తీక్, మర్రి కోటేష్,రవి, సురేష్, ఆవుల వెంకటేశ్వర్లు, తేజావత్ బాబూరావు, బిక్కులాల్, దాస్య రాజేష్ హనుమ, లక్ష్మయ్య దాసు నాగేశ్వరరావు, బాలకిష్ట, మాజీ ఎంపిటిసి అజ్మీర నారాయణ, గోవర్ధన్, తోటకూరి రాంబాబు, వెంకటలక్ష్మీ,కోటి పార్వతి, వార్డు సభ్యులు ఇస్లావత్ ఉమ, రాజేష్, కమల రాములు, దారావత్ కిషన్, వాంకుడోతు నరేష్ పాల్గొన్నారు.

# పచ్చని కుటుంబాన్ని ఎడారిగా మార్చిన విషాద సంఘటన

ప్రమాదంలో తల్లి మృతి, కూతురు చావు బ్రతుకుల మధ్య కొట్లాడుతున్న విషాద గాధ

వైరా, జనవరి30,ప్రభాతవార్త:

ఆదివారం సాయంత్రం ఖమ్మం రెస్ట్‌ఇన్ హోటల్ వద్ద రోడ్డు దాటుతున్న తల్లి,కూతురిని ఇన్నోవా ఢీకొట్టిన ఘటనలో తల్లి దోసపాటి కల్పన(45) మృతి చెందగా, కూతురు మధుహాసిని చావు బ్రతుకుల మధ్య ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతుంది. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా వైరా పట్టణానికి చెందిన దోసపాటి రవి, కల్పన దంపతులు స్థానిక మధిర రోడ్డులో గీత కిరాణం దుకాణం పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. కుమారుడు సుమంత్ బిటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, కూతురు పదో తరగతి చదువుతూ కుటుంబం నిన్నటి వరకు హాయిగా ముచ్చటగా కొనసాగింది. ఖమ్మంలో తన బంధువుల శుభకార్యానికి వెళ్లి అనంత లోకానికి వెళ్లిన కల్పన కుటుంబ జీవితం విషాదంగా మారడంతో వారి కుటుంబం కకావికలమైపోయింది. ఖమ్మంలోని రోడ్డు దాటే క్రమంలో ఇద్దరు పిల్లలతో కలిసి కల్పన రోడ్డు దాటే క్రమంలో ఈ విషాద ఘటన జరిగింది. కుమారుడు ముందుగా వెళ్లిపోవడంతో కూతురితో కలిసి కల్పన ఒక వాహనం వస్తుందని ఆగి ముందుకు పోవడంతో అటుగా వస్తున్న ఇన్నోవా వాహనం ఇద్దరిని ఢీకొట్టడంతో తల్లి అక్కడికక్కడే మృతి చెంది కూతురు మృత్యువుతో పోరాడుతుంది. విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు తండోపతండాలుగా ఖమ్మం వెళ్లి మృతురాలి విషయమై వాకబు చేయగా కొన ఊపిరితోనైనా తన భార్య బ్రతికే ఉందని భర్త రవి, బంధువులకు తెలిపి హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించినా కల్పన ఓడిపోయి మృత్యువే గెలిచింది. కూతురు కళ్ళ ముందే తన తల్లిని, చెల్లిని కోల్పోతున్నా ఈ విషాద సంఘటనను చూసిన కుమారుడు కుప్పకూలిపోయాడు. ఒకవైపు భార్య మృతి చెందడం, మరోవైపు కూతురు మృత్యువుతో పోరాడుతుండటం ఏమి తోచని నిశ్శాహాయ స్థితిలో బావురమంటూ వలువురి మధ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న రవిని ఓదార్చాడం ఎవరి వలన కావడం లేదు. మృతదేహాన్ని స్థానిక మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కుమారుడిని, భర్తను ఓదారుస్తుంటే బంధువుల రోదనలు మారుమ్రోగాయి. ఇలాంటి ఘటన పగవాడికి కూడా రాకూడదని, అందరితో కలిసిమెలిసి ఉండే కల్పన విగత జీవిగా చూసి బంధువులు, పరిసర ప్రాంత ప్రజలు, సన్నిహితులు రోదిస్తుండటం ప్రతిఒక్కరిని కలిచివేసింది.




## మహాత్మాగాంధీకి నివాళులు



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 30**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కారేపల్లిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం,అహింససిద్ధాంతాలతో ప్రజలలో చైతన్యం నింపి స్వాతం త్ర్య పోరాటంలో జాతిపితగా మహాత్మాగాంధీ ప్రజల హృదయాలలో నిలిచారన్నారు. నేడు గాంధీ చూపిన బాటే భారతావనికి దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, సర్పంచ్‌లు ఇస్లావత్ సుజాత, బానోతు కుమార్, సొసైటీ డైరక్టర్ మర్సకట్లరోశయ్య, మార్కెట్‌కమిటీ డైరక్టర్ వాంకుడోతు నరేష్, ఎండి హనీఫ్, బూక్యా రాంకిషోర్‌నాయక్, మండల బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజీద్ పాషా, బానోతు కోటి, వీరన్న(వక్రం), ఆంగోతు మల్లు, ఆదెర్ల రామారావు, మల్లేష్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

## నేటి నుండి గోవిందు తండాలో కంటి వెలుగు శిబిరం



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 30**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి తేజ్ల శ్రేష్ట చెప్పారు. సింగరేణి మండలం మాదారంలో సోమవారం కంటివెలుగు శిబిరంలో వందమందికి పైగా ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా 800 మందికి పైగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లదా ్దలు, మందులను అందజేసినట్లు చెప్పారు. కంటి సమస్యలు తలెత్తినపుడు సకాలంలో వైద్యం చేయించుకోకపోతే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటంతోపాటు కళ్లజోళ్లను అందజేస్తుందని, శస్త్రచికిత్స అవసరమైన వారికి ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తా ్తరని చెప్పారు. మాదారం పంచాయతీ గోవిందుతండాలో రెండు రోజుల పాటు కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎఎన్ఎం పుష్పతోపాటు ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధికి నివాళులు



*కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త*

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మన జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైన ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఐసిసి అగ్రనేత, ప్రియతమ నాయకులు రాహుల్‌గాంధి భారతదేశ స్వాతంత్ర్య ప్రజా సమస్యలపై, దేశం ఏకీకరణకై కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారిలో సెప్టెంబర్ 07న ప్రారంభమైన భారత్ జోడో సెప్టెంబర్ 07 నుండి జనవరి 29 వరకు 135 రోజులు 3570 కిలోమీటర్లు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా రాహుల్‌గాంధికి, నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి త్వరలో జరగనున్న హాథ్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొందూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, పాయ్‌పూర్ సర్పంచ్ శర్మ, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ్ల పుల్లారావు, మండల మైనార్టి సెల్ అధ్యక్షులు చోటు, కాంగ్రెస్ నాయకులు తోట జనార్ధన్, దారారంగ, శ్రీనివాసరెడ్డి, పోతురాజు నరేంద్ర, జె. కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునరావు, విష్ణువర్ధన్‌రావు, నర్సింహారావు, దోసపాటి కృష్ణ, మేకల ప్రసాద్, సమీర్, ఎన్రోలర్, బానోత్ వంశీ నాయక్, బి. రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*

తల్లాడ రింగ్ సెంటర్లో సోమవారం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి విగ్రహం ముందు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసా సుధాకర్ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, వైరా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాడు ప్రకాష్‌రావు, టి. బాబు, తల్లాడ మాజీ జట్పీటిసి ధర్మసోత్ దశరథ్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తాళ్ళ వెంకటేశ్వర్లు, చిత్తలూరి రమేష్, గొల్లగూడెం



మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, నేలవెల్లి వెంకటయ్య, కృష్ణార్జున, వెంకట్రామయ్య, జమాల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకోవాలి



*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*

తామర పురుగుతో వేరు కుళ్ళు, తెగుళ్ళతో నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ గంటా శ్రీలతకు వినతిపత్రం అందించారు. రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ 2018 ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిన లక్ష రూపాయలు ఋణమాఫీ ఇప్పటి వరకు అమలుచేయలేదన్నారు. అసలు కంటే వడ్డీ ఎక్కువైందని వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని, డిసిసిబి బ్యాంక్ రైతుల భూముల వేలంపాట ఆపాలని అన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు లేకుండా పగటిపూట విద్యుత్ సరఫరా చేయాలని, సాగర్ జలాలను వారబంధీ విధానం లేకుండా నిరంతరాయం విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యకమ్రంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, పేరసాని రాజేశ్వరరావు, మస్తాన్, బొగ్గుల లింగారెడ్డి, కృష్ణారెడ్డి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

*పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన గొల్లమందల పేరయ్య ఇటీవల ప్రమాదవ శాత్తు కాలికి గాయలవ్వగా సోమవారం వారిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స చేయించుకున్నందుకు ఆయన ఖర్చుల బిల్లులను తమ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన మాచినేని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురవగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, ముత్తుం పురుషోత్తం, చెడపొంగు రవికుమార్ పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన



*తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త*

పౌర హక్కులను దళితులు, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమిరెడ్డి రవీంద్రారెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను దళితులు, గిరిజనులు ఎలా పొందాలనే దానిపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. మహిళల హక్కులు, వాటి విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీనివాస్, హెచ్ఎం వెంకటేశ్వరరావు, సెక్రటరి తదితరులు పాల్గొన్నారు.

## వీల్స్ బండి వితరణ




*పెనుబల్లి, జనవరి 30, ప్రభాతవార్త*

అభయా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం చౌడవరం గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకుడైన కలకోట అప్పారావుకి డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు ఆర్ధిక సహాయంతో చలమాల నరసింహారావు ప్రేరణతో సోమవారం రూ. 10 వేల విలువైన కూరగాయల వ్యాపారం నిమిత్తం తోపుడు బండిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వేముల నరసింహారావు, క్లబ్ సెక్రటరి కాపు హరిబాబు, అన్నపురెడ్డి సుంకయ్య, గునగంటి లక్ష్మీనారాయణ, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, కుర్రే సాంబిరెడ్డి, చలమాల సంధ్యారాణి, బి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని అప్పారావుకి అందజేశారు. వ్యాపారం నిమిత్తం తోపుడు బండి ఇచ్చి మా కుటుంబ పోషణకు కారకులైన అభయా లయన్స్ క్లబ్‌కు అప్పారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్లె దవఖానాలు మంజూరు పట్ల హర్షం

*కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త*

కల్లూరు మండలంకు నాలుగు పల్లె దవఖానాలు మంజూరైనట్లు వైద్యులు నవ్యకాంత్ తెలిపారు. కల్లూరు ఏ, కల్లూరు బి, చెన్నూరు, పెద్దకోరుకొండి గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో భవనంకు 20 లక్షల రూపాయలు విలువచేసే నిధులు మంజూరు చేయడం పట్ల కల్లూరు, చెన్నూరు, పెద్దకోరుకొండి పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు హర్షం వక్తం చేస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధన్యవాదాలు తెలిపారు.

## స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలు మరువలేనివి



*కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ అన్నారు. కల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుల అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి, వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారి యొక్క ఆశయల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శకుంతల, డిటి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

*కల్లూరు, జనవరి 30, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలకు రూ. 6 వేలు విలువచేసే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడిన కొండపల్లి సత్యజిత్‌రాయ్, హోస్ శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు కె. సుజాత, ఉపాధ్యాయులు ఎండి. మౌలాలి, శ్రీనివాసరావు, సీహెచ్. సుజన, మధుశ్రీ, జయరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

## ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

*సత్తుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:*



మండలంలోని కిష్టారం ఓపెన్‌కాస్టు నందు ఈనెల 28న సింగిల్ షిఫ్ట్‌లో 4,992 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సీ రిలే ఉద్యోగస్తులకు, మరియు సింగిల్ డేలో 12,942 టన్నులు బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఉద్యోగులను అభినందిస్తూ సోమవారం ఓసీ పీవో నర్సింహారావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. రానున్న రోజులలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తులను సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశ్వరరావు, ఇంజనీర్ వీరప్రసాద్, రక్షణ అధికారి విక్రమ్, ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ, ఇతర అధికారులు మరియు ఇ రిలే ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# దేశాన్ని కాపాడేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర

## -టిపిసిసి సభ్యుడు రాయల

*నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*

విచ్ఛిన్నకర శక్తుల నుంచి దేశాన్ని కాపాడేందుకే ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన స్ఫూర్తి సందేశాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశ సమగ్రత, సమైఖ్యత కోసం ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు 3,750 కిలోమీటర్‌లు భారత్ జోడో యాత్ర ముగింపును పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతిపిత



మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటంకు టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆతర్వాత పిఎస్ఆర్ సెంటర్ నందు భారత్ జోడో యాత్ర ముగింపు విజయోత్సవంను పురస్కరించుకుని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు కేక్‌కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అంతదించిన మహనీయుడని ఆయన ఘనంగా కొనియాడారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు హత్ సే హత్ జోడో యాత్రతో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం

ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, స్థానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, పాలడుగు అప్పారావు, సూరేపల్లి రవి, మాగం సైదులు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, యండ్రాతి రుషికేశ్, సైదిరెడ్డి, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్, వీరబాబు, విజయ్, సంతోష్, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## నేటి బ్రాహ్మణ పాదయాత్రను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*



బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఈ 31వ తేదీన ఖమ్మం నగరంలో చేపట్టనున్న బ్రాహ్మణ పాదయాత్రను విజయవంతం చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి ఇంగువ రామకృష్ణశర్మ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులతో ఇంగువ రామకృష్ణశర్మ మాట్లాడుతూ బ్రాహ్మణుల ఐక్యత, బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాల కేటాయింపు, ధూపదీప నైవేద్య అర్చకులకు జీతాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయత్రను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. బ్రాహ్మణుల హక్కుల సాధన కోసం జరిగే ఈ పాదయాత్రలో బ్రాహ్మణ సమాజానికి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పురోహితులు, అర్చకులు, వంటవారు అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కవి,రచయిత వీరబాబుకు ఘనంగా సన్మానం

*నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*



ఇటీవల మహబూబాబాద్ జిల్లా లోని పెద్దనగారం గ్రామం నందు వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనంలో అనాసాగరం గ్రామంకు చెందిన మాజీ సర్పంచ్, కవి, రచయిత చిలకబత్తిన వీరబాబుకు శాలువా కప్పి, మెమెంటోను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గజల్ శ్రీనివాస్, సినీగేయ రచయిత సాధనాల నాయుడు, బుక్క సత్యనారాయణ, కొంపల్లి సత్యనారాయణ, కేవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో దారుణం

## 40మంది విద్యార్తీనీలను గదిలో బంధించి చితకబాదిన టీచర్లు
## కాళ్ళ నొప్పులతో నడవలేని స్దితిలో విద్యార్దులు
## ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్ధులకు రక్షణ కరువు

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి విద్యార్దులను గదిలో బందించి విచక్షణారహితంగా దారుణంగా కొట్టి ఒక్కొక్క విద్యార్దిని తల్లిదండ్రులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. .... శుక్రవారం ఈ సంఘటన జరిగితే విద్యార్దినీలు భయపడుతూ ఆలస్యంగా పత్రిక విలేకరులకు తమ తల్లిదండ్రులు ద్వారా సమాచారం ఇచ్చారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... 9వ తరగతి గదులు పై గదిలో ఉండటంతో టీచర్లు క్లాసులకు వెళ్లకుండా సిలబస్ పూర్తి కాకుండానే పరీక్షలు రాయించి సరైన మార్కులు రాకపోవడంతో దండించేవారిని,



దీనిలో కొందరు విద్యారుధ్రులు కోపంగా ఆ టీచర్ల పేర్లతో కెమెరాలు లేని గదిలోకి తీసుకువెళ్ళి ఉన్న సీసీ కెమెరాలు బంద్ చేయించి తలుపు గడి పెట్టి విచక్షణ రహితంగా కొట్టడంతో విద్యార్ధులకు తీవ్రంగా కాళ్ళు వాపులతో లేవకుండా ఉన్నారు. సోమవారం ఉదయం తల్లిదండ్రులు హాస్టల్‌కి రావడంతో వారిపై పడి ఏడ్చి తమ బాధని చెప్పుకున్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్ధులకు విద్యాబుద్దులు నేర్పి ప్రేమగా చూసుకోవాలని ప్రభుత్వాలు చేబుతున్న రూ. లక్షలు జీతాలు తీసుకుంటూ విద్యార్ధుల జీవితాలతో ఆడుకుంటున్నారని వివిధ ప్రజా సంఘాల నాయకులు విద్యార్ది సంఘం నాయకులకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల మాదిరిపురంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్దిని కేబుల్ వైర్‌తో కొట్టడంతో విచారించిన అదికారులు సస్పెండ్ చేయగా మళ్ళీ అలంటి సంఘటన జరగగా విద్యారుధ్రలు ప్రభుత్వ హాస్టల్‌లో ఉండాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యార్ధులు కొట్టిన టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## హైదరాబాద్ తరలిన ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ నేతలు



*నేలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:*

మహజననేత మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద చేపట్టిన అనాథల అరిగోస మహదీక్షలో పాల్గొనేందుకు సోమవారం నేలకొండపల్లి నుంచి ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు వాహనాలలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు, కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, నాయకులు తోళ్ళ వెంకన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పొట్టపింజర బాల స్వామి, కొమ్ము రోషయ్య, కుక్కల రవీంద్రబాబు, వడ్లమూడి హనువ ంతరావు, గుండెపోగు శ్రీకాంత్, పలువురు అనాథ పిల్లలు పాల్గొన్నారు.

# పొంగులేటి సభకు భారీగా తరలివెళ్ళిన జనం

*ముదిగొండ,జనవరి 30, ప్రభాతవార్త :*

ముదిగొండ మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పొంగులేటి శ్రీనివాసరెడ్డి బోనకల్లు లోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మెళనానికి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. అంతే కాకుండా బీఆర్ఎస్ పార్టీలోని వివిద హోదాలలో ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు ఆ పదువులకు రాజీనామా చేసి పొంగులేటి శ్రీనన్న వెన్నంటి మా అడుగులంటూ భారీ ఎత్తున తరలివెళ్ళారు. భారీ ఎత్తున ముదిగొండ మండలం నుంచి పొంగులేటి అభిమానులు బీఆర్ఎస్ పార్టీని వీడి పొంగులేటి గోడుకు చేరడంతో ఒక్కసారిగా ముదిగొండ మండలంలో రాజకీయాలు వేడెక్కాయి. పొంగులేటి



శ్రీనివాస్‌రెడ్డికి మద్దతిచ్చే వరిలోయ ముదిగోండ బీఆర్ఎస్ పార్టీలో కీలక పాత్రలు పోషించే వారు కూడా ఉన్నట్లుగా శ్రీనన్న అభిమానులు చేప్పున్నారు. ఇంకా ముందు ముందు వారు కూడా శ్రీనన్న మాట అడుగులు వేస్తారని శ్రీనన్న అనుచరులు చెప్తున్నారు.

## మండలంలో మంత్రుల పర్యటన

*ముదిగొండ, జనవరి 30, ప్రభాతవార్త :*

మాదాపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రైతు వేదికను ఫిబ్రవరి 1న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ కలిసి ప్రారంబిస్తారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం స్దానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

# పూర్వ విద్యార్ధుల ఆపూర్వ సమ్మేళానం

*భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త:*

భద్రాచలంలో ఇంటర్ మీడియట్ దాకా గతంలో 1973 టూ 1975 కాలంలో చదువుకున్న పూర్వ విద్యార్ధులు గత పాతిక సంవత్సరాలుగా అంటే 1998 నుంచి నేటి వరకు అందరూ తప్పకుండా ప్రతి ఏటా కలుసుకుని వారు చదువుకున్న కాలం నాటి మధుర స్మృతులను తలచుకుంటూ ఏడాదికి రెండురోజులు భద్రాచలం, దగ్గర ప్రాంతాలలో చక్కగా వేడుక చేసుకుంటున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఈ స్మేహితుల గ్రూపు నిర్వాహకుడు, భద్రాచల నివాసి అయిన వివి.రమణ ఆధ్వర్యంలో తోటి స్నేహితుల చక్కటి సహాకారంతో, ఆర్ధిక అండదండలతో ఈ వేడుకను ఈ నేల 28 నుండి 29 వరకు భద్రాచలంలో జరుపుకున్నారు. దీనిని ఈ స్నేహితుల బృంద సభ్యులు స్థానిక నివాసి, ఐటీసీ పిఎస్‌పిడిలో డిప్యూటి జనరల్ మేనేజర్ గా పనిచేసి ఇటీవల రిరైర్ అయిన భక్త నిరంజన్ స్వగృహ ఆవరణలో కన్నుల విందుగా జరుపుకునానరు. ఈ వేడుకలో భద్రాచల వాసులే కాక సుదూర ప్రాంతాలు మైసూరు, బెంగుళూరు, హైద్రాబాద్, విశాఖపట్టణం, కాకినాడ, రాజమండ్రి, నెల్లూరు, కావలి, గుంటూరు తదితర ప్రాంతాల నుండి ఎందరో స్నేహితులు ఆడా మాగా స్నేహితులు తమ కుటుంబ సమేతంగా తరలి రావడం గమనార్హం. స్నేహానికి ఉన్న గొప్ప భంధాన్ని స్నేహానికి ఉన్న చెప్పలేని విలువలని చాటి చూపించారు. వీరు ఏటేటా ఈ విధంగా కలవడమే కాకుండా తమకి తోచినంతలో సమాజ సేవ చేస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది వారు గతంలో చదువుకున్న జూనియర్ కాలేజికి, విద్యుర్థులకు అధ్యాపకులకు చదువు కోసం ఎంతగానో ఉపయోగపడే మంచి ప్రొజెక్టర్‌ను డొనేట్ చేశారు. ఈ ప్రొజెక్టరు చాలా అధునాతనమైనది. కేవలం అధ్యాపకులు విద్యార్ధుల ద్వారా తయారు చేయబడిన పాఠ్యాంశాలనే కాక సాంఘిక మాధ్యమాలతో కూడా అనుసంధానం చేసి యూట్యూబ్, గూగుల్ వంటి వాటి ద్వారా కూడా ఎన్నో విజ్ఞాన విషయాలను విద్యార్ధులకు అందచేయవచ్చు, ఇటువంటి ఆధునికమైన ప్రొజెక్టరును జూనియర్ కాలేజీకి కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞత చాటుకున్న మిత్రబృందానికి ప్రిన్స్‌పాల్ కృష్ణవేణి అధ్యాపక బృందం, విద్యార్ధులు ధన్యవాదాలు తెలియజేశారు. దాదాపు 50 ఏళ్ళ నాటి విద్యార్ధులు ఇప్పటికీ తమ విద్యాలయాన్ని గురువులను గుర్తుంచుకుని ఈ విధంగా కాలేజీకి తమవంతు సహాయం చేయాలన్న తలంపు నిజంగా అభినంద నీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్ హరిబాబు, కాంట్రాక్టరు, సాంఘిక సంక్షేమకుడు టి.వి.చంద్రశేఖరు, రిటైర్డ్ స్టేట్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.పూర్ణచంద్రరావు, అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ పాండురంగ నరసింహారావు, వివి.సత్యనారాయణ, ప్రముఖ వాణిజ్య వేత్త బుద్దన సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు తలమానికం..

# భద్రాద్రికి కీర్తి పతాకం

**భద్రాద్రి కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన ఏజెన్సీ ముద్దు బిడ్డ త్రిష**

**అండర్ 19 ప్రపంచ కప్‌లో సత్తా చాటిన భద్రాద్రి ఆణిముత్యం**

**త్రిషపై ప్రశంసలు వర్షం కురిపించిన దేశ ప్రజలు**

**భద్రాద్రిలో ఆకాశాన్ని అంటుతున్న క్రీడాకారుల,క్రీడాభిమానుల సంబురాలు**

**త్రిషలాంటి బిడ్డ కలగడం మా పూర్వజన్మ సుకృతం : రామిరెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంకు చెందిన గొంగడి త్రిషారెడ్డి ఆదివారం సౌత్‌ఆఫ్రికాలో జరిగిన అండర్ -19 మహిళా క్రికెట్ ప్రపంచ కప్‌లో ఆల్ రౌండర్ ప్రతిభను కనపరిచి జట్టు విజయంలో కీలక పాత్ర వహించింది. వరల్డ్ కప్‌లో ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌తో తలపడిన భారత్ 68 పరుగులకే కట్టడి చేసింది. సునాయస విజయలక్ష్యంతో భరిలోకి దిగిన భారత్ జట్టు ఆదిలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాలు ఎదుర్కోబోతుందా అన్న తరుణంలో బ్యాటింగ్‌కు వచ్చిన భద్రాద్రి వాసి అయ్యి గొంగడి త్రిషారెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తూ తన సహచర క్రీడాకారిణి సౌమ్యథివారీతో కలిసి 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి దశాబ్ధాల కాలంగా ఊరిస్తున్న మహిళా ప్రపంచ కప్పును మొట్టమొదటిసారిగా భారత్‌కు అందించి విజయబాహుటా ఎగురవేసింది. మహిళా క్రికెట్ చరిత్రలోనే మొదటిసారిగా అండర్ -19 ప్రపంచ కప్‌ను గెలిచినా భారత్ జట్టుకు భారత ప్రధాని ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఇంతటి ఘనకీర్తిని సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన భద్రాచలంనకు చెందిన గొంగడి వెంకట రామిరెడ్డి (జిమ్ రెడ్డి), మాధవిల ఏకైక పుత్రిక త్రిషారెడ్డి కావడం భద్రాచలం గడ్డ చేసుకున్న అదృష్టంగా భద్రాద్రి వాసులు భావిస్తున్నారు. ఇంగ్లాండ్ కెప్టెన్ అద్భుతమైన క్యాచ్‌తో అవుట్ చేసి 24 పరుగుల వ్యక్తి గత స్కోర్‌ను భారత్ జట్టు ఖాతాలో వేసిన త్రిషారెడ్డిని ప్రపంచ క్రీడారంగం పొగడ్తలతో ముంచెత్తింది. బాల్యం నుండి క్రికెట్‌పై ప్రత్యేక ఆసక్తిని చూపడంపై దృష్టి సారించిన తల్లిదండ్రులు ఒక ప్రత్యేక నిపుణులతో శిక్షణ కల్పిస్తే ఈ క్రీడలో రాణిస్తుందని భావించిన తండ్రి రామ్‌రెడ్డి వివిధ నిపుణులతో శిక్షణలు ఇవ్వించారు. త్రిషారెడ్డి తనకు 8 సంవత్సరాల వయస్సు నుండే జిల్లా స్థాయిలో రాణిస్తూ అనేక సీరిస్‌లలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకొన్నది. కుమార్తెకు మరింత శిక్షణ కల్పించడం కొరకు తన తండ్రి రామిరెడ్డి ప్రధాన వృత్తిగా ఉన్న వ్యయామశాలను సైతం విడిచిపెట్టి రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో నివాసం ఏర్పరుచుకుని మరింత శిక్షణ ఇప్పించారు. అండర్ -19,20, రాంజీలలో రాణిస్తూ గత నెల ఇండియన్ టీంకు ఎంపికైన నాటి నుండి త్రిషారెడ్డిపై మరింత బాధ్యత పెరిగింది. తాను అండర్ -19 భారత జట్టుకు ఎన్నికై మొట్టమొదటిసారిగా న్యూజిల్యాండ్‌తో తలపడిన భారత జట్టులో స్థానం సంపాదించింది. భారత జట్టు తరుపున ఆడటంలో అత్యంత తక్కువ అనుభవం ఉన్న ఏ సందర్భంలోను అనుభవ రాహిత్యం కనిపించకుండా అపారమైన ప్రతిభను కనపరిస్తూ సౌత్ ఆఫ్రికాలో జరిగే అండర్ -19 ప్రపంచ కప్‌లో ఆల్‌రౌండర్ ప్రతిభను చాటిన త్రిషారెడ్డి మన భద్రాచలం వాసి కావడం మన ప్రాంత కారణమని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రశంసనలతో ముంచెత్తాడు. ఆదివారం రాత్రి మ్యాచ్ జరుగుతున్నంత సమయం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా క్రీడాకారులు, ప్రజలు, చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ టీవీలకు అత్తుక్కుపోయి క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించి త్రిషారెడ్డి ఆడే విధానానికి మంత్రముగ్ధులవుతూ మ్యాచ్ విజయం అనంతరం రోడ్లపైకి వచ్చి బాణా సంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీలను నిర్వహించారు.





**-త్రిషలాంటి బిడ్డ కలగడం మా పూర్వజన్మ సుకృతం ... రామిరెడ్డి**

ప్రపంచ కప్‌లో త్రిషారెడ్డి ఆల్‌రౌండ్ ప్రతిభను కనపర్చిన విధానాన్ని చూసి తల్లిదండ్రులు గొంగడి వెంకట రామిరెడ్డి, మాధవిలో ఆనందభాష్పాలతో చలించిపోయారు. ఇటువంటి బిడ్డ మాకు కుటుంబంలో జన్మించడం మా తరతరాల నుండి చేసుకున్న పూర్వజన్మ సుకృతమని కుటుంబసభ్యులు కొనియాడారు. త్రిష భద్రాచలం రాక కొరకు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, భారీ ఊరేగింపుతో ఘనస్వాగతం పలికాలని ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసుకుంటున్నారు. ఇంత ఘనకీర్తిని సాధించిన త్రిష తండ్రి వెంకటరామిరెడ్డిని ప్రభాతవార్త చరవాణి ద్వారా సంప్రదించగా .... చిన్ననాటి నుండి త్రిష విద్యాపరంగాను, క్రీడారంగంలోను, చాలా చురుకైన పాత్ర పోషిస్తుందని, ప్రస్తుతం తన కుమార్తె త్రిష హైద్రాబాద్‌లోని సైనిక్‌పూర్, భవన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుందని, చదువుల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తుందని తన కుమార్తె గురించి చెప్పుకుంటూ ఆనందోత్సాహంతో ఉప్పోంగిపోయారు.



## నాగనిత్యశ్రీకి కటాలో బంగారు పతకం

**శ్రీచైతన్య స్కూల్ కరాటే విద్యార్థులకు బంగారు పతకాలు**

**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త**

ఖమ్మం వర్తక సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నగరంలోని మామిళ్లగూడెం శ్రీచైతన్య స్కూల్ కరాటే విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు అందజేశారు. సుమారు 600 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొప్పురావూరి నాగ నిత్యశ్రీ(కటాలో గోల్డ్‌మెడల్), మూడో తరగతి ఎస్ ధాత్రి(కుమిటే లో గోల్డ్ మెడల్), 5వ తరగతి కార్తీక్(కటాలో గోల్డ్ మెడల్), ,నాలుగో తరగతిలో యశ్విన్(కుమిటేలో గోల్డ్ మెడల్) గెలుచుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చైతన్, కో ఆర్డినేటర్ నాగేందర్, ఆర్ఐ జయప్రకాశ్, ప్రిన్సిపాల్ నీరజ, ప్రైమరీ ఇన్‌చార్జి ఝాన్సీ, పీపీటీ ఇంచార్జి గీత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులను, కరాటే కోచ్ ఐదవ డాన్ షేక్ ఆరిఫ్‌ను అభినందించారు.

## జంతుహింస నివారణ చట్టాన్ని తప్పక పాటించాలి



**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:**

ప్రతీ భారత పౌరుడు పర్యావరణ ఫరిరక్షణ చట్టం... వన్యప్రాణి సంరక్షణ చట్టం, జంతు హింస నివారణ చట్టాన్ని తప్పక పాటించాలని, లేకపోతే శిక్షార్హుడవుతాడని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతు సంక్షేమంపై సమావేశం నిర్వహించారు. జంతువులు, పక్షులను, నీటిలో బ్రతికే జీవాలను హాని కలిగించవద్దని, వాటి ఆవాసాలను నాశనం చేయవద్దని, పక్షులు నివాసం ఉన్న వృక్షాలను నరకరాదని, జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియాను స్థాపించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశువైద్యాధికారి పురంధర్, ఎస్‌పీసీఏకు సంబంధించిన అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పీడీవీ ఆంజనేయశర్మ, ప్రసాదరావు, జేవీఎస్ చంద్రశేఖర్, ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## వరల్డ్ కప్‌లో ప్రతిభ చాటిన త్రిషకు అభినందనలు

**త్వరలో త్రిషకు భద్రాచలంలో అభినందన సభ: నెహ్రూ కప్ ఆర్గనైజర్స్**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

దక్షిణాఫ్రికాలో జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో తన ప్రతిభ చాటి వరల్డ్ కప్ గెలవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా, అశోక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భద్రాచలంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ... భద్రాచలంకు చెందిన చిన్నారి త్రిష ప్రపంచంలోనే నెంబర్ వన్ మహిళా క్రికెట్ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇది భద్రాచలం పుణ్యక్షేత్రానికే గర్వకారణం అని, రాబోయే రోజుల్లో ఇండియాకు త్రిష ఆడటం ఖాయమని తెలిపారు. త్రిష ఇండియాకు తిరిగి వచ్చాక భద్రాచలంలో త్రిషకు అభినందన సభ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. త్రిష తల్లిదండ్రుల ఎంతో గొప్ప పని చేశారని, తన కూతురుని తీర్చిదిద్దిన వైనం పులువురికి ఆదర్శంగా నిలవడం జరిగింది అన్నారు. త్రిష తండ్రి జిమ్ రాంరెడ్డి దంపతులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరోజు, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, ఉపాధ్యక్షులు మడిపల్లి నాగార్జున, గుమ్ములురి శ్రీనివాసరావు, ఊడుతార రమేష్, క్రికెట్ పాషా పాల్గొన్నారు.



## భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పరితోష్ పంకజ్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం నూతన ఏఎస్పీగా సోమవారం బాధ్యతలు చేపట్టిన పరితోష్ పంకజ్. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా పరితోష్ పంకజ్ ప్రస్తుత ఏఎస్పీగా కొనసాగుతున్న రోహిత్‌రాజ్ వద్ద నుండి బాధ్యతలు స్వీకరించారు. పరితోష్ పంకజ్ ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఏఎస్పీ పారితోష్ పంకజ్‌కు ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెమ్మట భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. అనంతరం ఏఎస్పీ కార్యాలయంకు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. పరితోష్‌పంకజ్ బీహార్ రాష్ట్రం బోజ్‌పుర్‌కు చెందిన వారు. 2020వ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యారు. గతంలో ఇండియన్ నేవీలో 5 సంవత్సరాలు పనిచేసి ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. భద్రాచలం ఏఎస్పీగా పనిచేస్తున్న రోహిత్‌రాజ్ బదిలీపై గ్రేహౌండ్స్ దళాలకు వెళ్ళినట్లు సమాచారం.